


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 15 ఆగష్టు 2025 పేజీలు 8


# వర్షాలతో అతలాకుతలం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** బంగాళఖాతంలో ఏర్పాడిన అల్పపీడన ద్రోణి ప్రభావం వల్ల గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వరదలు, వర్షాల కారణంగా ప్రభుత్వం అనేక జిల్లాలను రెడ్ అలర్ట్, ఆరెంజ్ అలర్ట్‌గా ప్రకటించింది. మహబూబ్‌నగర్ జిల్లాలలో బుధవారం రాత్రి నుండి తెల్లవారుజాముున వరకు ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురిశాయి. దీంతో జనజీవనం అతలాకుతలం అయింది. పలుచోట్ల లోతట్టు ప్రాంతాలు జలమైయమయ్యాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని చెరువులు, కుంటలు వర్షపు నీటితో నుండి అలుగు పారుతున్నాయి. జూరాల ప్రాజెక్టు, కోయిల్ సాగర్ రిజర్వాయర్ వంటి ప్రాజెక్టులు జలకళ సంతరించుకున్నాయి. ఎగువ ప్రాంతం నుండి వరద ప్రభావం తగ్గడంతో ఈ ప్రాజెక్టుల గేట్లను కొన్నింటిని మూసి వేశారు. ఇదిలా ఉండగా భారీ వర్షాలకు మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర ప్రాంతాలకు ప్రధాన రహదారులపై భారీ








ఎత్తున వర్షపు నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. దివిటిపల్లి వద్ద ఓ బ్యాటరీ ఫ్యాక్టరీ సమీపంలో భారీ వర్షపు నీటి కారణంగా ప్రైవేట్ బస్సు వాగులో ఒరిగిపోయింది. ఈ సంఘటనలో ఎలాంటి ప్రమాదం జరగక పోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి సంఘటన స్థలానికి వెళ్ళి పరిస్థితిని సమీక్షించారు. ముఖ్యంగా జాతీయ రహదారి 44 వద్ద భారీ నీరు చేరడంతో రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. ఆ తరువాత పరిస్థితిని అదుపులోకి తెచ్చి ట్రాఫిక్‌ను దారిమళ్ళించారు. భారీ వర్షాల వల్ల జడ్చర్ల, హైద్రాబాద్ సర్వీస్‌రోడ్ దగ్గర చెరువులో భారీగా నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్ద అండర్ రైల్వే బ్రిడ్జ్ రక్షణ గోడ కూలీ పోవడంతో వర్షపునీరు బ్రిడ్జ్ లోపలి భాగానికి చేరుకోవడంతో ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగింది. బ్రిడ్జ్ క్రింద చేరిన నీటిని మోటర్ల ద్వారా బయటకు పంపిస్తున్నారు. ఇదిలా ఉండగా వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిట శ్రీహరి, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. వర్షాల సమాచారం తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు.










## భూ పరమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలి.



**వెల్దండ మేజర్ న్యూస్ :** భూపారమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కల్వకుర్తి ఆర్డిఓ జనార్దన్ రెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్. కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా తహసిల్దార్ కార్తీక్ కుమార్ ను. మండలంలోని భూభారతి సంబంధించిన పలు అంశాలు. అదేవిధంగా ఇటీవల కురుస్తున్న వర్షాల. పట్ల. అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో. ఆర్ ఐ. శంకర్. రెవెన్యూ సిబ్బంది. దయాకర్. రమేష్. గణేష్. సహదేవ తదితరులు

## గైరాన్ తండాలో ఘనంగా తీజ్ వేడుకలు



**చారకొండ: మేజర్ న్యూస్ :** గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతికగా తీజ్ వేడుకలను మండలంలోని గైరాన్ తండాలో గిరిజనులు ఘనంగా జరుపుకొన్నాడు. ఈసందర్భంగా గిరిజన యువతులు భక్తిశ్రద్దలతో తొమ్మిది రోజులపాటు బుట్టల్లో గోదుమ గింజలు పెట్టి మొలకెత్తిన తర్వాత ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం తీజ్ వేడ నికల ముగింపు కార్యక్రమంలో భాగంగా తండాలో డప్పు చప్పుళ్ల నడుమ గిరిజనులు సాంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. దీంతో తండాలో పండగ వాతవరణం నెలకొంది. పెళ్లికాని యువతులు మొలకెత్తిన బుట్టలను నెత్తిన పెట్టుకొని ఊరేగించారు. అనంతరం సమీపంలోని చెరువులో మొలకల బుట్టలను నిమజ్జనం చేశారు. వేడుకల్లో ఎస్ఐ షంషుద్దీన్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రామ్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు గ్వార లక్ష్మణ్, నర్సింహరెడ్డి, నాయకులు సురేద దర్రెడ్డి, మహేందర్, జేసీబీ వెంకటయ్యగౌడ్, కుకుడాల శ్రీనివాసులు, గిరిజన నాయకులు శివరాంనాయక్, గోపినాయక్, బాలునాయక్, సర్దారానాయక్, జకుడునాయక్, హరినాయక్, రామంల్నాయక్, హనుమంతునాయక్, గిరిజన మమిళలు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో అలుగు దుంకుతున్న దాస్ పల్లి చెరువు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలోని పలుచోట్ల చెరువులు కుంటలు నిండి అలుగు దుంకుతున్నాయి, రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో తెలకపల్లి పెద్ద చెరువు, దాసుపల్లి చెరువు పర్వతాపూర్, చిన్న చెరువు ముద్దునూరు, చెరువు అనంతసాగర్, పెద్దపల్లి, ఆలేరు, లక్నారం, గడ్డంపల్లి, తదితర చోట్ల చెరువులు కుంటలు నిండిపోయాయి, చెరువులు, కుంటల కింద వాగులు పొంగిపొర్లుతున్నాయి, మండల స్థాయి అధికారులు భారీ వర్షాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను వివరించి అప్రమత్తం చేస్తున్నారు, మరో రెండు రోజులపాటు వర్షాలు కురవన్నట్లు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన నర్సింగాపురం బి ఆర్ యస్ మాజీ సర్పంచ్ బిట్లీ శ్రీనివాసులు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం నర్సింగాపురం గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ బిట్లీశ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్స్ పార్టీ చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరవ మధుసూదన్ రెడ్డి పనితీరుకు ఆకర్షితుడై హైద్రాబాద్ లో వారి నివాసం లో కాంగ్రెస్స్ కండువా కప్పుకొని పార్టీ లో చేరడం జరిగింది ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు హనుమాన్ రావు కొండన్న యాదవ్ వడ్డే రాములు సత్యనారాయణ లు ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యత గల పౌష్టికారం అందించాలి....

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి...**




**పెద్దమందడి మేజర్ న్యూస్ :** అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు నాణ్యమైన పౌష్టికారం అందించడంతోపాటు మంచి స్నేహపూరితమైన వాతావరణంలో విద్యను అందించాలని ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి అంగన్వాడి కార్యకర్తలకు సూచించారు. పెద్దమందడి మండలం మోజర్ల గ్రామ అంగన్వాడి కేంద్రంలో గురువారం నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై విద్యార్థులకు అన్నప్రాసన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలను సైతం బలోపేతం చేస్తున్నామని కేంద్రాలకు వచ్చే చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎమ్మెల్యే అంగన్వాడి టీచర్లను ఆదేశించారు అనంతరం అంగన్వాడీ టీచర్లు ఎమ్మెల్యే రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జడ్పిటిసి వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి సత్యారెడ్డి, సాయిచరణ్ రెడ్డి, తిరుపతిరెడ్డి, బాబూరెడ్డి, వెంకట్రామిరెడ్డి, టైలర్ రవి, గట్టు యాదవ్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. 85

## ఉప్పునుంతల మండలంలో వరద ఉధృతి: అధికారుల అలెర్ట్



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ఉప్పునుంతల మండలంలో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చిలుకలవాగు, దుందుభి నది సహా స్థానిక వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తమై, ప్రమాదకర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించారు. మామిళ్లపల్లి, దాసర్లపల్లి మధ్యలోని చిలుకలవాగు, మొల్గర వద్ద దుందుభి నది ప్రవాహం ఉధ్భృతంగా ఉండటంతో అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాసులు, సీఐ నాగరాజు, ఎస్ఐ వెంకటరెడ్డి, తాసిల్దార్ ప్రమీల మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహ దేవస్థానం చైర్మన్ వేముల నరసింహారావు లతో కూడిన బృందం పరిస్థితులను సమీక్షించింది. ప్రమాదకర ప్రాంతాలలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి, బారికేడ్లు ఏర్పాటు చేశారు. మొల్గర, పెద్దాపూర్ గ్రామ శివారులో దుందుభి నది ప్రవాహం భారీగా కొనసాగుతోంది. స్థానిక ప్రజలు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం బ్రిడ్జిల నిర్మాణాన్ని డిమాండ్ చేస్తున్నారు. మొల్గర, ఉల్పర వద్ద దుందుభి వాగుపై 350 మీటర్ల బ్రిడ్జి నిర్మాణం కోసం గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనుమతులు మంజూరైనప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో టెండర్ ప్రక్రియ పూర్తయినా, కాంట్రాక్టర్ ఇంకా పనులు ప్రారంభించలేదు. ఈ బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలని ఉప్పునుంతల, వంగూరు మండల ప్రజలు అచ్చంపేట ఎంఎల్ఏ వంశీకృష్ణను కోరుతున్నారు. వరద ప్రవాహం కారణంగా రాకపోకలు నిలిచిపోవడంతో తమ కష్టాలు తీరాలంటే బ్రిడ్జి నిర్మాణమే శాశ్వత పరిష్కారమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్రమాదకర ప్రాంతాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని, నదిని దాటేందుకు అత్యుత్సాహం చూపవద్దని స్థానికులకు సూచిస్తున్నారు. చింతపల్లి గ్రామం మీదుగా ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని ప్రయాణికులకు సలహా ఇచ్చారు. ఈ వరదలు, రాకపోకల సమస్యలు స్థానిక జనజీవనంపై తీవ్ర ప్రభావం చూపుతున్న నేపథ్యంలో, శాశ్వత పరిష్కారాల కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. 73

## ప్రజలు వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తప్పనిస అవసరమైతేనే ప్రయాణాలు చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి నియోజకవర్గ ప్రజలకు సూచించారు.. వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి ఈ క్రమంలో గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి చిట్యాల వాగు నల్లచెరువు అలుగులను సందర్శించి పరిశీలించారు బారి నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయని వనపర్తి రెడ్ జోన్ గా పరిగణించారన్నారు ఈ క్రమంలో ప్రజలు అత్యవసర సమయాలలోనే ప్రయాణాలు చేయాలని , మరో రెండు రోజులు అప్రపంతంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు అత్యవసర సమయాల్లో ఎలాంటి అవసరం ఉన్న తన నెంబర్కు కాల్ చేయాలని 9494216666అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలోనూ కంట్రోల్ రూమ్ఏర్పాటు చేశామని సంప్రదించగలరని ఆయన సూచించారుకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. 82

## వనపర్తి జిల్లా బిజెపి నూతన జిల్లా కమిటీ మరియు కార్యవర్గ కమిటీ ఎన్నిక









**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** గురువారం రోజు బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ కమిటీకి ముఖ్య అతిథి బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలు 421 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా నెలకు ప్రతి మహిళకు 2500/- నిరుద్యోగులకు 4016/- నిరుద్యోగ భృతి ఆసరా పెన్షన్లు 4000/- దివ్యాంగుల పెన్షన్ 6000/- కళ్యాణ లక్ష్మి కింద లక్షతో పాటు తులం బంగారం 18 ఏళ్ల నిండిన ప్రతి విద్యార్థినికి ఉచిత స్కూటీ జాబ్ క్యాలెండర్ ద్వారా ఏడాదిలోపు 2 లక్షల ఉద్యోగాల భర్తీ ఇందిరమ్మ ఇల్లు పథకాలు అమలు చేయలేక ఘోర వైఫల్యం చెందాడని స్థానిక ఎన్నికలకు వెళ్లే దమ్ము ధైర్యం రేవంత్ రెడ్డికి లేదని కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయవలసిందేనని 42% రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు పంచుతామంటే ఒప్పుకునే ప్రసక్తే లేదని దేశంలో మూడు రాష్ట్రాలకు పరిమితమై ప్రజల ఆదరణ పొందలేక రాబోయే బీహార్ ఉత్తరప్రదేశ్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓట్ల చోరీ పేరుతో కొత్త నాటకానికి తెర తీశారని ఎలక్షన్ కమిషన్ అధికారికంగా ఫిర్యాదు చేయమంటే పలాయనం చిత్తగించిన కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలు నమ్మే ప్రసక్తే లేదని రాబోయే రోజుల్లో హస్తం చేతిలో ఉన్న కర్ణాటక హిమాచల్ ప్రదేశ్ తెలంగాణ కూడా చేజారిపోవడం ఖాయమని అప్పుడు రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి సోనియా గాంధీ గాడిద గుడ్డే దిక్కని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు ఆదేశం మేరకు నూతన జిల్లా కమిటీ మరియు కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది. ఉపాధ్యక్షులు బాశెట్టి శ్రీనివాసులు, పద్మమ్మ,కే శివారెడ్డి,గోర్ల బాబురావు,రాఘవేందర్ గౌడ్,మొరార్జీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శులుపి శ్రీనివాస్ గౌడ్,పెద్దిరాజు,వారణాసి కల్పన,కార్యదర్శులుసురేందర్ యాదవ్,రామ్ రెడ్డి,కావలి తిరుపతయ్య,కాటమోని కృష్ణ గౌడ్,గుంటి మణి వర్ధన్ సాగర్,సరోజ,కోశాధికారిబండారుకుమారస్వామి,కార్యాలయ కార్యదర్శి ఆగపోగు కుమార్,మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్,సోషల్ మీడియా ఇన్చార్జ్,ఆనంద్ కుమార్, ఐటీ ఇన్చార్జ్,జి ఆంజనేయులుపాత్రికేయ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ సర్పంచ్ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై లారీని ఢీకొట్టిన కారు





**పెబ్బేరు మేజర్ న్యూస్ :** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ సమీపంలో గురువారం ఉదయం జాతీయ రహదారిపై యూరీయా తీసుకెళుతున్న లారీ బోల్తా పడటంతో ఓ వ్యక్తి మృతి చెందాడు.ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గద్వాల నుంచి కొత్తకోటకు యూరియా తీసుకొని వెళుతుండగా కారు (%చీ 70ా%8100) రంగాపురం వద్ద లారీ కుడి టైర్లను ఢీకొట్టడంతో అదుపుతప్పి డివైడర్ ను ఢీకొని బోల్తా పడింది. ఈ ఘటనలో లారీ డ్రైవర్ ఎండి.మసూద్ తమ్ముడు ఎండి.మహబూబ్ (22) తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి అన్న డ్రైవర్ ఎండి.మసూద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి...

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఉధృతంగా ప్రవహిస్తున్న రోడ్డు నుండి పాదచారులు, వాహనాలు దాటే ప్రయత్నం చేయవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. జిల్లాలో భారీ వర్షాల వల్ల చెరువులు, వాగులు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో కలెక్టర్ గురువారం వనపర్తి మండలం అంకూర్



గ్రామం వద్ద రోడ్డుపై నుంచి ప్రవహిస్తున్న వాగు ఉధృతిని స్వయంగా పరిశీలించారు. బుద్ధారం కుడి కాలువ పొంగి పోర్లడంతో ఇరిగేషన్ శాఖ అధికారులు జంగమయ్య పల్లి, బలిజ పల్లి చెరువుల ద్వారా నీటి అలుగు పారి అంకురు వద్ద ఘనపూర్ వనపర్తి రోడ్డుకు అడ్డంగా నీటి ప్రవాహం కొనసాగుతుంది. ఉధృతంగా పారుతున్న నీటిని పరిశీలించిన కలెక్టర్ రెండు వైపుల పోలీస్ సిబ్బంది నిలబడాలని, పాదచారులు కానీ, వాహనదారులు కానీ రోడ్డు దాటకుండా రోడ్డు మూసివేసి కాపలా కాయాలని ఆదేశించారు. రోడ్డు పై నుండి ప్రవాహం తగ్గే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ డి. ఈ ని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా కాజ్‌వేల ద్వారా, రోడ్డు పై నుంచి నీటి ప్రవాహం ఉంటే ప్రజలు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, ఇరిగేషన్ శాఖ డి. ఈ ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## గండి పడిన కేఎల్ఐ కాల్వ మరమ్మత్తులు వెంటనే చేయాలి. ఎమ్మెల్యే, కలెక్టర్.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గండి పడిన కేఎల్ఐ కాల్వ మరమ్మత్తులు వెంటనే చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామ శివారులో కే ఎల్ ఐ కాల్వ గడ్డిపడంతో గురువారం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ రెవిన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. కే ఎల్





ఐ కాలువ గండి పడడంతో రైతుల పంట పొలాలు తింటాయని, వెంటనే మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు అందించాలని అధికారులకు సూచించారు, అదేవిధంగా కాలువలు కోతకు గురి కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, వారి వెంట ఆర్డిఓ జనార్దన్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ జిల్లా అధికారి, తహసిల్దార్ ఇబ్రహీం, ఈఈ శ్రీకాంత్, స్థానిక నాయకులు, రైతులు తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు క్షేత్రస్థాయికి అధికారులు.

**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండలంలో వరద జాగ్రత్తల నేపథ్యంలో గురువారం తహసిల్దార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంయుక్తంగా వెన్నచర్ల నుంచి నక్కలపల్లి వెళ్ళే మార్గంలో చెరువు



నుండి ఉధృతంగా పారుతున్న అలుగును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అక్కడ పోలీసులు ఒక గార్డును నియమించారు. అంతేకాకుండా దేదినేనిపల్లి గ్రామంలోని కృష్ణ సముద్రం వద్ద నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో అక్కడి ప్రజలకు జాగ్రత్తలు సూచించారు. ఈ పర్యవేక్షణ అనంతరం పరిస్థితులపై నివేదికను కొల్లాపూర్ రెవిన్యూ డివిజనల్ అధికారికి సమర్పించామని తెలిపారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**వెల్దండ మేజర్ న్యూస్ :** వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక తహసిల్దార్ కార్తీక్ కుమార్. అన్నారు భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా గురువారం. మండల పరిధిలోని గానుగట్టు తాండ వంతెనను ఆయన



పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలు అత్యవసర పనులకు మాత్రమే బయటికి వెళ్లాలని. అదేవిధంగా . జలాశయాల వద్దకు పిల్లలు పెద్దలు. వెళ్లకూడదని. విద్యుత్ స్తంభాలకు. దూరంగా ఉండాలని రైతులు విద్యుత్ మోటార్ల వద్ద. జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.

# బంజారాల ఆచార సంప్రదాయాలు ఉట్టిపడేలా తీజ్

**లింగాల మేజర్ న్యూస్:** గిరిజన తండాలలో అవివాహిత ఆడపిల్లలు ప్రత్యేకంగా జరుపుకునే పండుగ తీజ్. గోధుమ మొలకలను తీజ్ గా పిలుస్తారు. కాలం మారుతున్నా లంబాడీలు మాత్రం తమ సంస్కృతిని, సంప్రదాయాన్ని కాపాడుకుంటూ వస్తున్నారు. ఆధునిక ప్రపంచంలోనూ తమ సంప్రదాయాలను కాపాడుకుంటూ ప్రతి ఏటా తీజ్ ఉత్సవాలను వైభవంగా జరుపుకుంటున్నారు. గిరిజనులు ఏటా శ్రావణ మాసంలో లంబాడా తండాల్లో తొమ్మిది రోజులపాటు తీజ్ ఉత్సవాలు సందడిగా నిర్వహిస్తుంటారు. మండల కేంద్రమైన లింగాల లోని బంజారా కాలనీలో గల మేరమ్మ ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో తీజ్ సంబరాలను ఘనంగా జరుపుకుంటున్నారు.

**బంజారుల సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ ప్రత్యేకత:** బంజారాల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండగ. తరతరాలుగా వచ్చే ఆచార పద్ధతులు ఉట్టిపడేలా తీజ్ వేడుకలను జరుపుకుంటారు. ఈ పండుగ ప్రారంభించడానికి ముందు బంజారాల గ్రామాల్లో, తండాల్లో ఆడపిల్లలంతా కలిసి ఇంటింటికీ తిరిగి గ్రామంలోని పెద్దల ఆశీర్వాదం తీసుకుంటారు. ఉత్సవాలు నిర్వహించడానికి ఊరి పెద్ద నాయక్, కార్బారిలా చర్చించి పండుగను ప్రారంభిస్తారు. శ్రావణ మాసంలో పౌర్ణమి రోజు తీజ్ పండుగ ప్రారంభం అవుతుంది. మొత్తం తొమ్మిది రోజులపాటు వేడుకలు జరుపుకుంటారు. ముందుగా ఉత్సవాలకు కావాల్సిన గోధుమలు, శనగలు, ఇతర సామగ్రి సమకూరుస్తారు. ఆడపిల్లల కోసం వారి సోదరులు ఇంటి వద్దనే బుట్టలను అల్లుతారు. దీనికి అడవిలో దొరికే దుసేరు తీగను తీసుకొచ్చి, పుట్టమట్టి సేకరించి అందులో తుల్జాభవాని, దండియాడి, సేవాబాయా, సీతలా భవాని పేర్లతో బుట్టలను తయారు చేస్తారు. అలా తయారు చేసిన బుట్టల్లో మొదటగా తండా నాయకుడితో పుట్టమట్టిని బుట్టలలో వేయిస్తారు. ఆతర్వాత నానబెట్టిన గోధుమగింజలు ఆ బుట్టలో చల్లిస్తారు. సాంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాలు మొదలు పెడతారు. ఆడపిల్లలు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం బుట్టల్లో గోధుమ మొలకలు పెరిగే విధంగా నీళ్లుపోస్తారు. పాటలు పాడుతూ సంప్రదాయ నృత్యాలతో తండాల్లో తీజ్ సంబరాలు ఆనందంగా జరుపుకుంటారు. బంజారాల జీవనంలో సేవలాల్ మహారాజ్ తెచ్చిన క్రాంతి సాంస్కృతికంగా, ధార్మికంగా వారి జీవితాలను ఏవిధంగా ఉన్నతంగా మలచారో పాటల రూపంలో విపులంగా వివరిస్తూ కొలుస్తారు. తీజ్ కు బంజారాల పండుగల్లో పవిత్ర స్థానం ఉంది. బంజారాలకు మేరమ్మ, హింగ్లా, తోల్జ, సీత్ల, ద్వాలంఘర్, కేంకళి, మంత్రాల్ అనే ఏడుగురు స్త్రీ దేవతలు ఉన్నారు. బంజారా ఆడపిల్లలు ప్రధాన పాత్రధారులుగా ఉండి జరిపే పండగ తీజ్. పెళ్లీడు వచ్చిన అమ్మాయిల నాయకత్వంలో మిగతా అమ్మాయిలు కలసి భక్తిశ్రద్ధలతో ఈ పండుగను ఎంతో సంబరంగా జరుపుకుంటారు.





**తొమ్మిదిరోజుల పాటు కఠిన నియమాలు:** ఈ తొమ్మిది రోజుల అమ్మాయిలకు కఠిన నియమాలు ఉంటాయి. ఉప్పు, కారం లేని భోజనం తినాలి. అత్యంత పవిత్రంగా ఉండాలి. భక్తితో దేవతలను పూజించాలి. తండా నుంచి బయటకు వెళ్లకూడదు. మాంసం నిషేధం. బావి నుంచి నీటిని తెచ్చే బిందెను నేలపై పెట్టకుండా నేరుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిరిపై ఉంచిన తీజ్ బుట్టలో నీరు పోయాల్సిందే. నృత్యాలు చేసినంత సేపు బిందెను నెత్తిపై పెట్టుకొని నిలబడాల్సిందే. తొమ్మిదిరోజుల పాటు రోజుకో పూజా కార్యక్రమం నిర్వహిస్తారు. నానబెట్టిన శనగలను రేగిముళ్లను గుచ్చే ఒక విలక్షణమైన ఆచారాన్ని బోరడిఝుష్కెరో పేరుతో పిలుస్తారు. గోధుమలను బుట్టలో చల్లడం సాయంత్రం నిర్వహిస్తారు. పెండ్లికాని ఆడపిల్లలు రేగిముళ్లకు శనగలు గుచ్చుతుంటే వారికి బావ వరుస అయినవారు ముళ్లను కదిలిస్తారు. అయినా అమ్మాయిలు సహనంతో శనగలను ముళ్లకు గుచ్చాల్సి ఉంటుంది. తీజ్ ఎంత ఏపుగా, పచ్చగా పెరిగితే తమకు నచ్చిన జీవిత భాగస్వామి వస్తారని విశ్వసిస్తారు. ఏడో రోజు రొట్టెలు, బెల్లం కలిపిన ముద్దను మేరామ అమ్మవారికి సమర్పిస్తారు. ఎనిమిదో రోజు బంజారుల ఆరాధ్యదేవతల ప్రతిరూపాలను మట్టితో చేసి పూజిస్తారు. ఈ ఉత్సవాల్లో నిర్వహించే ఉయ్యాల ఆట అందరిని ఆకర్షిస్తుంది. తొమ్మిది రోజుల పాటు ఉపవాస దీక్ష చేస్తూ ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం మొలకలకు నీళ్లు పోస్తూ పూజలు చేస్తారు. చివరిరోజు నిమజ్జనం కనుల పండువగా నిర్వహిస్తారు. వివిధ ప్రాంతాల్లో ఉండే తమ బంధువులను ఆహ్వానిస్తారు. మొలకల బుట్టలను ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యువతులు తీజ్ ను తలపై పెట్టుకుంటారు. తీజు ను పెద్దల తలపాగాలో ఉంచి ఆశీర్వాదాలు తీసుకుంటారు. అలా తొమ్మిది రోజుల్లో గోధుమ నారు ఏపుగా పెరుగుతుంది. అలా బుట్టల్లో గోధుమ మొలకలను పెంచి, వాటి చుట్టూ ఆడిపాడి, తొమ్మిదోరోజు సమీపంలోని చెరువులో గాని వాగులో గాని నిమజ్జనం చేస్తారు. వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, ఊరంతా బాగుండాలని, మంచి మొగుడు రావాలని కోరుకుంటూ, అంతరించి పోతున్న గిరిజన సంస్కృతిని అపూర్వంగా కాపాడుకోవడానికి అడవి బిడ్డలు ప్రతి ఏటా తీజ్ పండుగను భక్తిగా జరుపుతున్నారు. తీజ్ బుట్టలను తలపై ఉంచుకొని డప్పు చప్పుళ్లతో సంప్రదాయబద్ధంగా నృత్యాలు చేస్తూ ఆటాపాటలతో బయలుదేరి చెరువుల్లో తీజ్ ను నిమజ్జనం చేస్తారు.

**లింగాల మేరమ్మ ఆలయంలో తీజ్ వేడుకలు– 17న తీజ్ నిమజ్జనం :** మండల కేంద్రమైన లింగాల లోని బంజారా కాలనీలో మేరమ్మ ఆలయం ప్రాంగణంలో 9వ తేదీ పౌర్ణమి రోజు ఎంతో వైభవంగా తీజ్ వేడుకలకు శ్రీకారం చుట్టారు. తొమ్మిది రోజులపాటు బంజారులు తమ కుటుంబాలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ ఇండ్లను పరిశుభ్రంగా ఉంచుకుంటున్నారు. బంధువుల రాకతో గృహాలు కళకళలాడుతున్నాయి. బంజరులు నిర్వహించే ఈ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉండగా ఈనెల 17 ఆదివారం రోజు తీజ్ నిమజ్జనంతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.







# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు...!

## - ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు అశోక్...

**బాలానగర్ మేజర్ న్యూస్ :** పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు అని బాలనగర్ మండల కేంద్రంలో ఉన్న %బాజ% బాలుర హాస్టల్ కి నూతన బిల్డింగ్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు అశోక్ డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప హాస్టల్ పరిస్థితి మాత్రం మారడం లేదన్నారు. వర్షం వస్తే విద్యార్థులు భయంతో పరుగులు తీస్తున్నారని అన్నారు. రాత్రి 12 గంటల సమయంలో విద్యార్థులు ఇబ్బంది పడడంతో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ కి షిఫ్ట్ చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం స్పందించి నూతన బిల్డింగ్ కోసం కృషి చేయాలని తెలిపారు. లేనిచో జిల్లావ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ మండల నాయకులు చంటి, హమీద్, చరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు లక్షల ఎల్ఓసి చెక్కును అందజేత....



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండలంలోని లంకాల గ్రామ నివాసి దూల వెంకటన్న కుమారుడు దూల అరుణ్ కుమార్ కి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని గ్రహించి, గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే స్పందించి, గతంలో 5,00,000, ఐదు లక్షల రూపాయలు ఇవ్వగా మళ్లీ రెండవసారి కూడా 5,00,000 ఐదు లక్షల రూపాయల ఎల్ఓసి ని మంజూరు చేయించడంజరిగింది. మంత్రి ఆదేశాల మేరకు ఐదు లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, రాజబాబు, కిసాన్ సెల్ మండల కార్యదర్శి ,ఎం నరేష్, మాజీ వార్డ్ మెంబర్ విష్ణు సాగర్, టైలర్ శ్రీనివాసులు, రవికుమార్ సాగర్, యాంకి జనార్ధన్ రెడ్డి, జట్రం బుడ్డన్న, బీసం బాలరాజు, పాండు సాగర్, జీకే మూర్తి, ఈడిగి పెద్ద శ్రీనివాసులు, చిన్న శ్రీనివాసులు, పొగబండి కిష్టన్న, సూరి, వెంకటన్న, కుమ్మరి రాజు, మహానంది,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొనడం జరిగింది, దూల వెంకటన్న గారి కుటుంబం మరియు గ్రామ ప్రజలు, రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అన్నగారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

## కార్పోరేట్ పాఠశాల కు దీటుగా ముస్తాబు అవుతున్న సిపిఎస్ పెద్దమందడి పాఠశాల




**పెద్దమందడి మేజర్ న్యూస్ :** సంకల్పం గొప్పదైతే సహకరించే వారిని ఆ పరమాత్ముడే పంపిస్తాడు అన్నట్టుగా పెద్దమందడి మండల కేంద్రంలోని సిపిఎస్ పెద్దమందడి ప్రాథమిక పాఠశాలను అదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు అందరూ కలిసి దాదాపు120000/- (ఒక లక్ష ఇరవై వేల రూపాయలు )జమ చేసుకొని కార్పొరేటు పాఠశాల ను తలపించే విధంగా పాఠ్య పుస్తకాలలో ఉన్న విజ్ఞానాన్ని తరగతి గదుల గోడలపై రంగురంగుల చిత్రాలతో పాటుగా దేశనాయకుల ఫోటోలు, సైంటిస్టుల చిత్రాలు మరియు పిల్లలను ఆకర్షించే విధంగా కార్టూన్లతో అందంగా తీర్చిదిద్దుతున్నారు.ఈ కార్యక్రమానికి యువకులు, ఉద్యోగులు సహకారం అందించారని ఆర్థిక దాతలకు అంతులేని వందనాలు తెలుపుతూ ప్రధానోపాధ్యాయులు బండి శ్రీనివాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ పనులు అతి త్వరలో పూర్తి అవుతాయని వివరించారు.

## వర్షాలకు విద్యుత్ తో అప్రమత్తంగా ఉండాలి, విద్యుత్ ఏ ఇ శ్రీశైలం



**రేవల్లి మేజర్ న్యూస్ :** వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు పడుతున్నాయి. చెరువు, వాగులు, వంకల్లోకి వరద నీరు చేరి ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మండలంలోని గ్రామాల్లో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ ఏ ఇ శ్రీశైలం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తడిసిన విద్యుత్ తీగలు,విరిగిన స్తంభాలు,వ్యవసాయ మోటార్లు, విద్యుత్ నియంత్రికలు ముట్టుకోరాదని, ఎక్కడన్నా హై వొల్టేజ్ తీగలు తెగిపడితే సమీప విద్యుత్ అధికారులకు, లైన్ మాన్ చెప్పాలన్నారు.వర్షాలు పడుతున్నపుడు ప్రజలు విద్యుత్ స్థంబాల వద్దా,నియంత్రికాల వద్దకు వెళ్లకుండా దూరంగా ఉండలని విద్యుత్ అధికారి శ్రీశైలం కోరారు. అత్యవసర సమయంలో క్రింద నెంబర్ లను విద్యుత్ అధికారి శ్రీశైలం 7731927809, ఇతర విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని తెలుపుతున్నారు.

# భారీ వర్షాలతో అధికారులు అప్రమత్తంగా ఉండాలి...

**- ఇలాంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి...**
**- కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు పొంగులేటి. జూపల్లి. ఉత్తంకుమార్ రెడ్డి లు**





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రానున్న మరో మూడు రోజులు వనపర్తి జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా పకడ్బందీగా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు తీసుకోవాల్సిన అప్రమత్తత పై గురువారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలసి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీల తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో వనపర్తి జిల్లా నుండి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో గత 24 గంటల్లో కొన్ని మండలాల్లో భారీగా మరికొన్ని ప్రాంతాల్లో మోస్తారు వర్షాలు పడ్డాయని, ఎలాంటి ప్రాణ నష్టం కానీ ఆస్తి నష్టం జరగలేదని తెలిపారు. రానున్న రెండు మూడు రోజులు సైతం వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ ఇచ్చిన హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని, విపత్కర పరిస్థితి ఏర్పడితే ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉన్నట్లు తెలిపారు.జిల్లా యంత్రాంగం అన్ని రకాల సహాయ సామాగ్రితో పోలీస్, జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇళ్లను, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వనపర్తి జిల్లాలోని ఘనపూర్ మండలంలో 116 మిల్లీ మీటర్లు, పెద్దమందడి 103, కానాయపల్లి గోపాల్పేట్, వనపర్తి మండలాల్లో 98 మిల్లీ మీటర్లు, విలియం కొండ, మీరాస్పల్లి, ఆత్మకూర్, సోలిపూర్, రేవల్లి, మదనాపూర్, పానగల్, అమరచింత, యేదుల మండలాల్లో 60 నుంచి 95 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా మిగిలిన ప్రాంతాల్లో మోస్తారు వర్షాలు కురిసినట్లు తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వర్షాల వల్ల జరిగే సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం అన్ని జిల్లాలకు అండగా ఉంటుందని, కలెక్టర్లు జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తంగా ఉంచి ఎక్కడ ఆస్తి ప్రాణ నష్టం జరుగకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువులు, కుంటలకు గండ్లు పడితే వెంటనే మరమ్మతులు చేయించాలని సూచించారు. రానున్న రోజుల్లో సైతం అప్రమత్తంగా ఉండాలని, అధికారులు, సిబ్బందికి ఎలాంటి సెలవులు ఇవ్వడం లేదని అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ ప్రజలకు అండగా ఉండాలని ఆదేశించారు. వర్షాలు పూర్తి అయ్యాక పాడైపోయిన రోడ్లు వెంటనే మరమ్మతులు చేయించాలని డ్రైనేజీ లు శుభ్రం చేయించాలని ఆదేశించారు. జిల్లాలలో ఎక్కడైనా పంట నష్టం జరిగి ఉంటే సర్వే చేయించి నివేదిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, జిల్లా నుండి ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం :

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- పేదలకు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం
- 16 నెలల్లో మూడు కొత్త ఇంజనీరింగ్ కళాశాలలు

**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్ :** పేదల సంక్షేమమే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ రూరల్ మండలం లోని మాచన్ పల్లి గ్రామంలోని ఎఎంఆర్ గార్డెన్ హాల్ లో కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై 445 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, గత పది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డుల కోసం పేద ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆయన చెప్పారు. ఈ రోజు పేద ప్రజల ఆకాంక్ష నెరవేరిందన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలు తమకు రేషన్ కార్డులు లేవని , ఇండ్లు లేవని అడిగారని ఆరోజు మాట ఇచ్చామని, ఇచ్చిన మాట ప్రకారం ఇల్లు లేని నిరుపేదలకు మహబూబ్ నగర్ మండలంలో 776 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటికే 442 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభం కావడం జరిగిందని, 3 కోట్ల రూపాయలు కూడా ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. దేశంలోనే రేషన్ షాపుల్లో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం ఒక్కటే అని ఆయన స్పష్టం చేశారు. ఆర్థికంగా పేద ప్రజలను బలోపేతం చేయడానికి ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఆయన తెలిపారు.16 నెలల కంటే ముందు ఒక్క ఇంజనీరింగ్ కళాశాల కూడా మన మహబూబ్ నగర్ లో లేదని, ఇప్పుడు మూడు కొత్త ఇంజనీరింగ్ కళాశాలలు మన మహబూబ్ నగర్ నియోజకవర్గానికి వచ్చాయని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే గారు తన సొంత నిధులతో వంద మంది పేద విద్యార్థులకు ఉచితంగా ఇంజనీరింగ్ విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంజనీరింగ్ విద్యను చదవాలనే కోరిక ఉండి చదువుకోవడానికి స్తోమత లేని నిరుపేద కుటుంబానికి చెందిన పిల్లలకు ఈ అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా తెప్పించుకోవాలి.. - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్లు, ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపు యజమానులు యూరియా కొరకు ఎప్పటికప్పుడు, డబ్బులు కట్టి తెప్పించుకోవాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ వనపర్తి పట్టణంలోని పి. ఎ.సి.ఎస్ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. గోదాములో ఉన్న యూరియా నిల్వలు, బయట సూచిక బోర్డు పై రాసి పెట్టిన నిల్వల వివరాలను పరిశీలించారు. ఎరువుల నిల్వలు సరిపడా ఉన్నాయా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో రైతులు జోరుగా వ్యవసాయం సాగు చేస్తున్నందున యూరియా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సూచించారు. యూరియా నిల్వలు దగ్గర పడకముందే డబ్బులు కట్టి యూరియా తెప్పించుకోవాలని సూచించారు. రైతులకు అవసరం మేరకు ఇవ్వాలని సూచించారు.ఆర్డీఓ సుబ్రమణ్యం, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్వర రావు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# డిజిటల్ తరగతులు ప్రారంభించిన ఎంఈఓ అనిల్ గౌడ్

**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఎస్సీ లో దాతలు టీవీ9 వెంకటేష్, రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు గోపాల్ సహకారంతో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతులను మండల విద్యాధికారి ,ఎంఈఓ అనిల్ గౌడ్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఈఓ అనిల్ గౌడ్ మాట్లాడుతూ...ఈ రోజు మనం కేవలం ఒక టెలివిజన్‌ను ప్రారంభించడం లేదు, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తుకు కొత్త మార్గం చూపుతున్నాం. డిజిటల్ తరగతులు మన విద్యార్థులకు ప్రపంచాన్ని దగ్గరగా చూసే అవకాశం కల్పిస్తాయి. కేవలం పుస్తకాల్లోని పాఠాలకే పరిమితం కాకుండా, వీడియోలు, యానిమేషన్ల ద్వారా కష్టమైన విషయాలను కూడా సులభంగా అర్థం చేసుకోవడానికి ఇది సహాయపడుతుంది. విద్యార్థులు చురుగ్గా ఆలోచించేలా,సృజనాత్మకంగా నేర్చుకునేలా ఈ డిజిటల్ విద్య తోడ్పడుతుంది" అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పుర పెద్దలు, దాతలు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.దాతలు వెంకటేష్, గోపాల్ మాట్లాడుతూ...మా ఈ చిన్న సహకారం వల్ల ఇంత మంచి కార్యక్రమం జరుగుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందించడం మనందరి బాధ్యత. ఈ డిజిటల్ తరగతులు విద్యార్థులను బయటి ప్రపంచంతో అనుసంధానం చేస్తాయి. ఈ టీవీ ద్వారా వివిధ విషయాలపై విద్యా కార్యక్రమాలు చూసి వారు తమ జ్ఞానాన్ని పెంచుకోవచ్చు. మా ఈ చిన్న సహాయం మరికొంతమంది దాతలను ప్రోత్సహిస్తుందని ఆశిస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. కన్యాకుమారి, ఉపాధ్యాయులు బాలరాజు, వివేకానంద, పుర ప్రముఖులు తిరుపతి, నర్సింలు, మామిళ్ల కిష్టప్ప, నాగరాజు, బోయ వెంకటేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పద్మమ్మ, అంగన్వాడీ టీచర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.
















## పేద విద్యార్థులకు వసతి గృహాల్లో కూడా రక్షణ లేదా?

**- వార్డెన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలి**

**- బీఎస్పీ ఊట్కూర్ మండల అధ్యక్షుడు కొక్కు గౌతం**

**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో చదువుతున్న గిరిజన విద్యార్థిని హాస్టల్ వార్డెన్ మద్యం మత్తులో బయటకు గెంటివేయడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఈ ఘటనపై బీఎస్పీ ఊట్కూర్ మండల అధ్యక్షుడు కొక్కు గౌతం గురువారం బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులు, సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తరువాత పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ "పేద విద్యార్థులు చదువుకునే వసతి గృహాల్లో కూడా రక్షణ లేకుండా పోయింది. మద్యం మత్తులో ఉన్న వార్డెన్ జగదీశ్వర్ రెడ్డి విద్యార్థులపై దుస్సహ ప్రవర్తన చేసి, అర్థరాత్రి పూట గిరిజన విద్యార్థిని హాస్టల్ నుంచి బయటకు గెంటివేయడం అమానవీయమైంది. వార్డెన్‌పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారులను డిమాండ్ చేశారు.

## మల్లేపల్లికి రాకపోకలు అంతరాయం

ఊట్కూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామం నుంచి మల్లేపల్లి గేటు వైపు వెళ్లే రహదారి వరద నీటితో మునిగిపోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. బుధవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సమీపంలోని వాగులు పొంగిపొర్లి రహదారి మీదుగా నీరు ప్రవహిస్తోంది. దీంతో గ్రామస్తులు అత్యవసర పనుల కోసం కూడా బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర వైద్య సాయం కోసం వెళ్లే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నప్పటికీ, నీరు తగ్గే వరకు రాకపోకలు పునరుద్ధరించడం సాధ్యం కాదని వెల్లడించారు.












## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి సమస్యలు పరిష్కరించాలి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెల్కపల్లి మండలం పరిధిలోని ఆలేరు గ్రామంలో గురువారం నాడు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారని ఏఐవైఎఫ్ నాయకులు పాఠశాలను సందర్శించడం జరిగింది ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దేశమోని ఆంజనేయులు మాట్లాడుతూ ఉన్న విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు ముఖ్యంగా నీల సమస్య డ్రైనేజీ సమస్య ఫుడ్ సమస్య సమస్యలు ఎదుర్కొంటున్నారు, మంచినీటి తాగు సమస్య చాలా దారుణంగ ఆ ఒక్క భోజనం కూడా ఉడికి ఉడకని లాగా ఉండడం చాలా దారుణమైన పరిస్థితి అదే విధంగా కూరగాయలు ఇచ్చిన మెనూ ప్రకారంగా చేయకుండా తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు ఆ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు నరహరి సార్ తో సమస్యలు గురించి చర్చించడం జరిగింది ఆ సార్ నేను ఇద్దరం కలిసి అన్నం పరిశీలించగా ఒకే ప్లేట్లో అన్నం తినడం ఆ స్కూల్ సమస్యల గురించి తెలుసుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు నరహరి ఉపాధ్యాయులు సత్యం బాలయ్య ఏఐవైఎఫ్ నాయకులు రమేష్ వెంకటేష్ బాలకృష్ణ తదితులు ఉన్నారు.

## క్షయ రహిత సమాజం లక్ష్యంగా పనిచేద్దాం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యంగా ప్రధానమంత్రి టీబీ (క్షయ) ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సంధ్య అన్నారు. గురువారం తెల్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపును ప్రారంభించారు. మధుమేహం, ధూమపానం, మద్యపానం, హెచ్ఐవీ, గతంలో టీబీ ఉన్నవారు. వారి కుటుంబ సభ్యులు, సన్నిహితులను అధిక రిస్క్ గల వ్యక్తులుగా గుర్తించి స్క్రీనింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం న్యూక్లియిక్ యాసిడ్ యాంప్లిఫికేషన్ టెస్టింగ్ ఆధారంగా రోగ నిర్ధారణ చేస్తారని వెల్లడించారు. రోగులకు ఉచిత చికిత్స అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ వీర్ పాల్, టీబీ సూపర్ వైజర్ శ్రీనివాసులు, ఏఎన్ఎంలు శ్రీదేవి, అలివేల, హెల్త్ అసిస్టెంట్లు రవీందర్ రావు, సందీప్ రెడ్డి, ఎక్స్ రే డాక్టర్ పవన్ కళ్యాణ్, కౌన్సిలర్లు పద్మ, జ్యోతి, టెక్నీషియన్స్ అమన్, చందు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యచంద్ర పౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామాలలో ఐమాక్స్ లైట్లు తో వెలుగులు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామంలో సూర్యచంద్ర పౌండేషన్ అధినేత ఎస్ సూర్య మోహన్ రెడ్డి వారి సహాయంతో గ్రామంలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం ఎల్లమ్మ దేవాలయం దగ్గర ఐమాక్స్ లైట్లు పునరుద్ధరణ చేయించడం జరిగింది. దీంతో పూర్వ వీధులు మొత్తం వెలుతురుతో ఆనందకరమైన వాడలుగా కనబడడం కలగా గ్రామంలోని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర పౌండేషన్ అధినేతకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలుపుతూ అభినందించండి జరుగుతుంది.

## వాగుల ఉధృతితో ప్రజలకు హెచ్చరిక



**మాగనూర్ మేజర్ న్యూస్ :** భైరంపల్లి గ్రామ ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ కార్యదర్శి రాములు సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వాగులు , వంకలు పొంగి పొర్లుతున్నాయి. భైరంపల్లి గ్రామానికి వెళ్లే రహదారిలో గురువారం వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఎవరు కూడా పొంగి పొర్లుతున్న వాగును దాటడానికి ప్రయత్నించకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు, వృద్ధులు బయటకు వెళ్ళరాదని తెగిపోయిన విద్యుత్ తీగలు, స్తంభాలను తాకరాదని సూచించారు. ఎవరైనా శిథిలావస్థకు చేరిన మట్టి ఇండ్లలో ఉంటే ఈ వర్షానికి కూలిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి వెంటనే అప్రమత్తమై ఇతర సురక్షితమైన ప్రాంతంలో నివాసం ఏర్పరుచుకోవాలని సూచనలు సలహాలు సూచించారు.

## తిరంగా జెండా ఎగురవేద్దాం...దేశ భక్తిని చాటుదాం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తీరంగా జెండా ఇంటింటి పై ఎగురవేసి దేశ భక్తిని చాటుదాం అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ పిలుపునిచ్చారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి అధిష్టానం పిలుపు మేరకు తిరంగ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అవదూత్ మఠం నుంచి సెంటర్ చౌక్, వీర సావర్కర్ చౌరస్తా మీదుగా సత్యనారాయణ స్వామి చౌరస్తా వరకు సాగింది. ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లాడుతు ఎందరో మహానుభావుల త్యాగ ఫలతంగా స్వాతంత్ర్యం దక్కిందని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రతి ఇంటిపై తిరంగ జెండా ఎగురవేసి దేశ భక్తిని చాటుదాం అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ కే. రతంగ్ పాండు రెడ్డి, పి. శ్రీనివాసులు, జిల్లా నాయకులు అద్యక్షుడు సత్య యాదవ్, రఘు రామయ్య గౌడ్, నందు నామాజీ, సిద్ది వెంకట్ రాములు, ఆశప్ప, లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్, సుజాత కృష్ణ, పట్టణ అధ్యక్షుడు పి. వినోద్ కుమార్, నాయకులు సత్య రఘుపాల్, చిన్న రఘు, సైదప్ప, విజయ్, లక్ష్మీకాంత్, హన్మతురావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవ పరేడ్ ను పరిశీలించిన జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్వాతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని నారాయ ణపేట జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో స్వతంత్ర దినోత్సవ పరేడ్ ప్రాక్టీస్ ను శుక్రవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పరిశీలించారు. పరేడ్ బాగా చేయాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. వేడుక లకు వచ్చే ప్రజలకు, జిల్లా అధికారులకు, విద్యార్థులకు ఎలాంటి ఇబంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని, భారీ వర్షాల నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్ లో ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. స్వతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్ పర్యవేక్షణ అధికారి అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్ ఆధ్వరంలో పరేడ్ కమాండర్ గా, రిజర్వు ఇన్స్పెక్టర్ ఆర్ ఐ నరసింహవ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ. ఎన్ లింగయ్య, జిల్లా ఆర్మ్డ్ రిజర్వు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దాసర్ దొడ్డిలో టిబీ ముక్త్ భారత్ క్యాంప్..



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిదిలోని దాసర్ దొడ్డి గ్రామంలో కర్ని పీహెచ్ సీ, చందాపూర్ సబ్ సెంటర్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్ తోపాటు ఎక్స్ రే పరీక్షలు అవసరమైన వారికి ప్రభుత్వ వాహనంలో తరలించి జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ వినోద్, డాక్టర్ హబీబ్, డాక్టర్ సమీనా, డాక్టర్ నవీన, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్, సిబ్బంది కేశవ్, ఏఎన్ఎం పద్మావతి, ఆండాలమ్మ, వేదవతి, మునియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ విగ్రహస్థాపన స్థలం కోసం కలెక్టర్ ,ఎమ్మెల్యే కు వినతి పత్రం

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ జిల్లా కేంద్రంలోని సింగారం చౌరస్తా సమీపంలోని సర్వేనెం 31 లో ప్రభుత్వ స్థలం ఉంది కావున అట్టి స్థలంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహా ప్రతిష్ఠాపన కోసం స్థలం కావాలని జిల్లా కలెక్టర్ ,నారాయణ పేట ఎమ్మెల్యే కు విశ్వహిందూ పరిషత్ తరఫున వినతి పత్రం అందజేశారు కార్యక్రమంలో విహెచ్ పి నాయకులు కురుమన్న, కన్న శివ కుమార్, మహేష్, శ్రావణ్, నరసింహ, పళ్ళ రఘు, చక్రి, శివాజీ అభిమానులు పాల్గొన్నారు.

## మనిషికి చెట్లే మనుగడ - ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రస్తుత పరిస్థితుల్లో మనిషి మనుగడకు చెట్లే ఆధారమని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి అన్నారు. గురువారంధన్వాడ మండలం కొండాపూర్ వద్ద గల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో వన మహోత్స వంలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలు నాటారు. మొదటి సారి కొండాపూర్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కి వచ్చేసిన ఎమ్మెల్యేకు విద్యార్థులు, ఉపాద్యాయులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకలకు సౌకర్యాలు కల్పించాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట పట్టణంలో ప్రతిష్టాత్మకంగా జరిగే శ్రీ కృష్ణాష్టమి వేడుకల కు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో మున్సిపల్ అధికారులను కోరారు. పట్టణంలో ఈ నెల 15,16 తేదీల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు జరుగుతాయని తెలిపారు. 15 రాత్రి శ్రీ కృష్ణుడి డోలారోహణం నిర్వహిస్తారని 16న ఊరేగింపు పాల ఉట్టి కొట్టే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఊరేగింపు నిర్వహించే గణేష్ మార్గం పూర్తిగా గుంతల మయం అయిందని గుంతలు పూడ్చి భక్తులకు సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రధానంగా సెంటర్ చౌక్ లో నిర్వహించే ఉట్టి కొట్టే ప్రాంతం గోతులు పడి బురదమయం అయిందని అన్నారు. అక్కడ గోతులు పూడ్చి ఉత్సవాలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అలాగే పారిశుధ్యం చర్యలు చేపట్టాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎత్తిపోతల పథకాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బిజ్వార్ కు చెందిన జలసాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్ నరసింహ గురువారం విలేకరుల సమావేశంలో నారాయణపేట జిల్లా రైతులకు సాగునీరు, త్రాగునీరు అందించే మక్తల్%-%నారాయణపేట%-%కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్. నర్సింహా ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో రెండు సంవత్సరాల్లో పథకాన్ని పూర్తి చేసి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం పనులు నత్తనడకన సాగుతున్నాయని విమర్శించారు. పనుల వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే భూములు కోల్పోయిన రైతులు, అఖిలపక్ష నాయకులు చేస్తున్న శాంతియుత నిరసనలకు ముగింపు పలకడానికి మెరుగైన నష్టపరిహారం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

## బాల్య వివాహాల నివారణపై అవగాహన



**ఊట్కూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విజన్ ఎన్జీఓ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చిన్న వయసులో వివాహం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక సమస్యలు గురించి విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వల్ల బాలికల్లో పోషకాహార లోపం, గర్భధారణ సమస్యలు, చదువును వదులుకోవడం, గృహహింస వంటి సమస్యలు పెరుగుతాయని హెచ్చరించారు. చట్టపరంగా పోక్సో చట్టం, ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ %-% 2006 ప్రకారం 18 ఏళ్ల లోపు బాలికల వివాహం, 21 ఏళ్ల లోపు బాలుర వివాహం నేరమని వివరించారు. ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తే మూడు సంవత్సరాల జైలుశిక్షతో పాటు జరిమానా విధిస్తారని పేర్కొన్నారు. ఎక్కడైనా బాల్య వివాహం జరిగినట్లు తెలిసిన వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాల్సిందిగా సూచించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ, "బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కలిసి పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజన్ ఎన్జీఓ కో-ఆర్డినేటర్ రవికుమార్, సీఎస్ఎం శైలజ, ఎంఈఓ మాధవి, తిరుపతయ్య, ఏపీఏ నరేష్, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు, జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ హెచ్ఎం కుసుమ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులను ప్రాథమిక దశలోనే గుర్తించాలి -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** క్షయ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే క్షయ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో సంచార క్షయ వ్యాధి సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ జెండా ఊపి సంచార క్షయ వ్యాధి సంరక్షణ కేంద్ర వాహనాన్ని మరియు సంచార హెచ్ఐవి పరీక్ష టూ వీలర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ టిబి సంచార వాహనం జిల్లాలోని అన్ని గ్రామాలను తిరుగుతూ ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించే విధంగా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించిన వెంటనే వారికి తగిన చికిత్స అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వందలాది మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారని ప్రధానంగా శ్వాసకోశ సంబంధిత ఈ వ్యాధి గాలి ద్వారా వ్యాపిస్తుందని ఎక్కువగా బలహీన శరీరంతో ఉన్నవారిలో, పోషకాహార లోపం ఉన్నవారిలో ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. క్షయ వ్యాధి పూర్తిగా నయం అయ్యే జబ్బు అని ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తోందని అయితే రోగులు క్రమం తప్పకుండా ఆరు నెలలపాటు మందులు వాడాలని సూచించారు. మధ్యలో మందులు ఆపేస్తే మళ్లీ తీవ్ర సమస్యలు వస్తాయి అని అన్నారు. నిరంతర దగ్గు, బరువు తగ్గడం, రాత్రివేళ చెమటలు, జ్వరం వంటి లక్షణాలు కనబడితే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని రోగులు మందులు పూర్తి కోర్సు వరకు వాడటం ద్వారా మాత్రమే పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. మంచి ఆహారం, శుభ్రత, సమయానుకూలమైన వైద్య పరీక్షలు అవసరమని వీటిపై ప్రజలలో అవగాహన పెంచడం, రోగులను వివక్ష చూపకుండా ప్రోత్సహించడం సమాజం బాధ్యత అని తెలిపారు. ఈ సంచార వాహనం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆర్థిక సహకారంతో భవిష్య భారత్ అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో నిర్వహిస్తున్నట్టు తెలిపారు . ఈ వాహనంలో వైద్యాధికారి ,ల్యాబ్ టెక్నీషియన్, ఎక్స్రే రే టెక్నీషియన్, ప్రోగ్రాం మేనేజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ విధులు నిర్వహిస్తారని తెలిపారు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహకారంతో పనిచేసే ఎక్స్రే – రే మిషన్, కళ్ళె పరీక్షలు చేసే సీబీ నాట్ మిషన్ ఉంటాయని క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలతో పాటుగా వ్యాధి నివారణ అవగాహన కార్యక్రమాలు, క్రమం తప్పకుండా మందులు వాడే విధంగా ఫాలోఅప్స్ చేయడం తదితర సేవలను అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ ,ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కృష్ణమోహన్, ఎ పి ఓ మినహాజ్, భవిష్య భారత్ ప్రోగ్రాం మేనేజర్ సాజిత్, దిశ ప్రోగ్రాం మేనేజర్ రమేష్, సాయికుమార్, డిపిఓ రేనయ్య, ఏ పి ఓ ఆర్ శ్రీనివాసులు, విజయ్ కుమార్, కోట్ర నిరంజన్ ఐ సి టి సి కౌన్సిలర్ శివకుమార్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వరదలకు కొట్టుకుపోయిన పంటలకు పరిహారం చెల్లించాలి



**కోడేరు, మేజర్ న్యూస్:** వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు ఉప్పొంగి వరదలు ఉధృతంగా రావడంతో వాగు అంచు పొలాలు పూర్తిగా నీటిమట్టమై వరదలకు కొట్టుకుపోయాయని కోడేరు మండల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాగు అంచు వెంట ఉన్న పొలాల పైకి వరద నీరు చేరి నాటువేసిన వరి నాట్లు పూర్తిగా కొట్టుకుపోయి రైతులు నష్టానికి గురయ్యారని మండలంలోని ఆయా గ్రామాల రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వాగు వెంట గల పంట పొలాలను సమీక్ష చేయించి వరదలకు కొట్టుకుపోయిన పంటలను గుర్తించి తగిన నష్ట పరిహారం చెల్లించి రైతులు ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు. గురువారం మండల కేంద్రానికి చెందిన ఓ రైతు తమ పంటపొలం పూర్తిగా నీట మునిగి వరదకు కొట్టుకుపోవడంతో ఆందోళన వ్యక్తం చేశాడు. అధికారులు వాగు అంచు పొలం రైతులను గుర్తించి వరదకు గురైన పొలాలను సమీక్ష చేసి నష్టపరిహారం చెల్లించాలని పలువురు రైతులు కోరారు.

# వరద ప్రవాహంలో ...

### చిక్కుకుపోయిన గొర్రెల కాపర్లు, గొర్రెలను కాపాడిన రెస్క్యూ సిబ్బంది
### - దగ్గరుండి సహాయక చర్యలను పర్యవేక్షించిన ఎమ్మెల్యే జిఎంఆర్





**మూసాపేట మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోల్కంపల్లి వద్ద బుధవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షాలకు పెద్దవాగు, కప్పెట వాగు ప్రవహించడంతో ఈ వాగుల మధ్యలో గల వ్యవసాయ పొలాల్లో దాదాపు 8 మంది గొర్రెల కాపర్లు 1000 కి పైగా గొర్రెలు చిక్కుకున్నాయి. దీంతో గొర్రెల కాపర్లు గ్రామస్తులకు సెల్ ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో స్థానికులు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కి సమాచారం ఇవ్వడంతో వెంటనే ఎమ్మెల్యే స్పందించి వాగు మధ్యలో చిక్కుకున్న గొర్రెలు, కాపర్లను రక్షించాలని వెంటనే జిల్లా కలెక్టర్, రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లడంతో అధికార యంత్రాంగం గురువారం తెల్లవారుజామున రెవెన్యూ, పోలీస్ ,తెలంగాణ రాష్ట్ర డిజిటల్ మేనేజ్మెంట్, బృందాలుగా ఏర్పడి సహాయక చర్యలు చేపట్టి 8 మంది గొర్రెల కాపర్లతోపాటు 1,000 గొర్రెలకు పైగా సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి వాగు దగ్గరుండి పర్యవేక్షించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కురుస్తున్న వర్షాలకు ప్రజలు అనవసరంగా బయటికి రావద్దని ఇండ్లు కూలిపోయిన, పంటల నష్టం వాటిలిన, ప్రభుత్వం తక్షణమే ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని గ్రామాల్లో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రజలు ఎవరు కూడా ఆ దైర్య పడవద్దని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ఆయన తెలిపారు .ఎలాంటి నష్టం జరగకుండా గొర్రెల కాపరులను, గొర్రెలను రక్షించినందుకు పోలీస్, రెవెన్యూ, డిజిటల్ మేనేజ్మెంట్ యంత్రాంగానికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వం నుంచి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి మంజూరైన 33 కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ గణేష్, ఎంపీడీవో కాలప్ప, మండల వ్యవసాయ అధికారి వేమారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ నుంచి మంజూరైన నూతన రేషన్ కార్డులను మణికొండ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి లబ్ధిదారునికి నూతన రేషన్ కార్డులు అందించడం జరిగిందని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మణికొండ మాజీ సర్పంచ్ ఆంజనేయులు, సుధా సాగర్, వీరేష్ బాబు, రఫిక్, నరేష్ ,వరద రవి, విక్టోబాజీ పాల్గొన్నారు.

## నేడు మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం

**కోడేరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన మోడల్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ లో జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల్లోనే అత్యధిక మార్కులు సాధించిన లోకేష్, కే అరవింద్ అనే విద్యార్థులను శుక్రవారం జిల్లా కలెక్టర్ చేతులమీదుగా సన్మానం మరియు నగదు బహుమతి అందజేస్తారని మోడల్ కళాశాల ప్రిన్సిపల్ రాఘవేందర్ తెలిపారు. ప్రతి విద్యార్థి ఇదే తరహాలో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన కోరారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న చిన్నవాగు - రాకపోకలు బందు



**లింగాల,మేజర్ న్యూస్:** ముసురుతో కూడిన భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులపై వాగులు ప్రవహిస్తూ ఉండడంతో ప్రయాణికులు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం వాపోయారు. గురువారం వాగు చిన్నవాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వాగు దాటలేక రాకపోకలు బంద్ అయినట్లు తెలిపారు. మండల పరిధిలోని అప్పాయి పల్లి ప్రధాన రహదారి పై వంతెన నిర్మాణం మధ్యలో నిలిపి వేయడంతో ప్రజలు అవస్థ పడుతున్నారని అన్నారు. లింగాల నుంచి అప్పాయపల్లి వెళ్లే మార్గంలో చిన్న వాగుపై రూ. 80లక్షలతో చేపట్టిన వంతెన పనులకు బిల్లులు రాకపనులను అర్ధాంతరంగా నిలిచిపోయాయని అన్నారు. దీంతో అప్పాయపల్లి, శ్రీరంగాపూర్ గ్రామాలకు వెళ్లే ప్రజలు, వాహనదారులు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చిన్న వాగుపై నిర్మాణ దశలో ఉన్న బ్రిడ్జిని త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా మండలంలోని పలు మార్గాలలో ఉన్న వాగులపై వంతెనలు లేక పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రధాన మార్గాలతో పాటు బైపాస్ మార్గాలలో ఉన్న పలు వాగులు వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహిస్తే రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల మధ్య ఉన్న వాగులపై వంతెనలు నిర్మించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపి నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అశోక్, రవి, ఉసేన్, నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లమలలో కురుస్తున్న భారీ వర్షాలకు దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించే భక్తులను ప్రజలను అప్రమత్తం చెయ్యాలి.
### కొండ చర్యలు విరిగిపడ్డ ప్రాంతాన్ని పరిశీలించిన పోలీసులు.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** శ్రీ ఉమామహేశ్వర దేవాలయం వద్ద కురుస్తున్న భారీ వర్షంకు కొండ చర్యలు విరిగిపడుతున్నాయని అధికారులు అప్రమత్తమవుతూ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచన మేరకు పోలీస్ యంత్రాంగం డిఎస్పి, సీఐ, ఎస్సై లు గురువారం శ్రీ ఉమామహేశ్వర క్షేత్రాన్ని సందర్శించి సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ భక్తులు ఎవరు కూడా భారీ వర్షాలు కురుస్తున్నందువలన శ్రీ ఉమామహేశ్వర క్షేత్రానికి రెండు రోజుల వరకు రావద్దని భక్తులకు సూచించారు. అనంతరం విరిగిపడిన కొండ చర్యలను పాలక మండలి సభ్యులతో ఆలయ సిబ్బంది అధికారులతో కలిసి డి.ఎస్.పి, సిఐ,ఎస్ఐ పరిశీలించారు.

## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లను, తాకవద్దన్నారు రోడ్డుపై వెళ్లేటప్పుడు మ్యాన్ హెూల్స్ డ్రైనేజీలను గమనించాలన్నారు. వర్షం పడేటప్పుడు చెట్ల కింద నిలబడడం కూర్చోవడం చేయవద్దని ఉధృతంగా ప్రవహించే చెరువులు, వాగుల, వద్దకు వెళ్లవద్దని కూలిపోయే స్థితిలో ఉన్న పాత కోడలు ఇండ్లలో ఉండవద్దని నియోజకవర్గ ప్రజలకు సూచించారు.

## వరదల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**లింగాల,మేజర్ న్యూస్ :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. గురువారం లింగాల శివారులోని అప్పాయిపల్లి వెళ్లే దారిలో వాగును సందర్శించారు. వచ్చే వెళ్లే ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరూ బయటికి రావద్దని సూచించారు. కాలువలు, చెరువుల ప్రాంతాల్లో పశువులను మేపడానికి ఎవరు వెళ్ళవద్దని సూచించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కూలీ పోయే ప్రమాదంలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత నివాసాలకు తరలివెళ్లాలని అన్నారు. అదేవిధంగా లోతట్టు ప్రాంతాలలో ఉండే ఇండ్లలోకి వర్షపునీరు చేరకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించాలని వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి, గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించాలన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజ్వర్వాయర్లు, చెరువుల దగ్గరకు వెళ్ళవద్దని సూచించారు.

## గండిపడ్డ కే ఎల్ ఐ కాల్వను పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని జూపల్లి శివారులో కేఎల్ఐ డీ-82 కాలువ 15.6 వద్ద గండి పడిన కాలువను సంబంధిత అధికారులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారయణరెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించి కాలువకు పడిన గండికి గల కారణాలపై ఆరా తీశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కశిరెడ్డి నారయణరెడ్డి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుం దని అన్నారు.కేఎల్ ద్వారా చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారయణరెడ్డి అన్నారు. గండి పడ్డ కాలువకు వేగంగా మరమ్మత్తులు చేయించి సాగునీరు అందించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని అన్నారు. కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ కాలువ ప్రవాహ సమయంలో అధికారులు, పోలీసులు, లస్కర్లు పర్యవేక్షించాలని సూచంచారు. ఎవరైన కాలువను ధ్వంసం చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయ దీని అన్నారు. వారి వెంట మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఠగుర్ బాలాజీసింగ్, సీఈ విజయ్భాస్కర్, ఎస్ఈ పార్థసారథి. కల్వకుర్తి డీఎస్పీ వెంకట్ రెడ్డి , ఎస్ఐ శంషుద్దీన్, ఈఈ శ్రీకాంత్, డీఈలు సమ్మయ్య, దేవన్న బుచ్చిబాబు, ఏఈలు మహేష్, వినయ్, క్రాంతిరెడ్డి, స్థానిక నాయకులు డిసిసి ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్, బాలరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి.**

**- జిల్లా కలెక్టర్,ఎస్పీలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్.**





**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపధ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి మంత్రి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో మంత్రి మాట్లాడుతూ... భారీ వర్షాల నేపధ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు,సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు.లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు,లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని, అలాగే నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ నర్సింగ్ రావు వివిధ శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నెట్టెంపాడులో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. కాలువల గుండా మురుగునీరు ప్రవహించే మార్గం లేక డ్రైనేజీ కాలువ నుంచి వెదజల్లే దుర్గంధం కారణంగా ఎప్పుడు ఎలాంటి రోగాల బారిన పడాల్సివస్తుందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ఇళ్లముందు ఉన్న కాలువల్లో మురుగు నీరు ఉన్నప్పటికీ, దుర్వాసన వెదజల్లుతుండటంతో అనేక మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా దోమలు దాడి చేస్తుండటంతో అనేక రకాలుగా వ్యాధుల బారిన పడతానేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ కాలనీలో మురుగునీరు మొత్తం ట్రాన్స్ఫార్మర్ చుట్టూ చేరి అర్త్ వస్తుందని దీంతో భయాందోళనకు గురవుతున్నామని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ లేని కారణంగా స్థానికులు ప్రతి రోజూ మురుగు నీటి మధ్య సహజీవనం సాగిస్తున్నా అధికారులు మాత్రం ఇలాంటి వాటిపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని ఆరోపిస్తున్నారు. ఎవరైనా ప్రజలు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారి నుంచి ఎలాంటి స్పందన కనిపించకపోవడం శోచనీయం. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని,బీసీ,ఎస్సీ ఇతర కాలనీలో డ్రైనేజీలు లేక మురుగు వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నా మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా కాలువలు నిర్మించక పోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురుగు రోడ్లపై పారి నివాసాల మధ్య నిలుస్తూ దుర్గంధం వెదజల్లుతోందని మండిపడుతున్నారు. దీంతో కాలనీలో దోమలు స్వైర విహారం చేస్తున్నాయని కాలనీ వాసులు వాపోతున్నారు. వర్షం పడితే జనం బయటకు రాలేని పరిస్థితి ఏర్పడిందని,ప్రజల సమస్యల పరిష్కరించడంలో అధికారులు మరియు పాలకులు పూర్తిగా విఫలం చెందడానికి ఈ ఘటన నిదర్శనం అని ఇప్పటికైనా అధికారులు మురుగునీరు నిల్వ ఉండకుండా వెళ్లేందుకు మార్గం దిశగా చర్యలు చేపట్టి డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని నెట్టెంపాడు గ్రామ ప్రజలు, కాలనీవాసులు కోరుతున్నారు.

## యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు

**పండించిన పంటలకు సరైన మందులు అందడం లేదంటూ రైతులు ఆవేదన**

**ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు యూరియా అందించాలంటూ డిమాండ్ చేస్తున్న రైతులు**



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రములో పాక్స్ గోదాం ఎదుట రైతులు తాము పండించిన పంటలకు యూరియా బస్తాల అందడం లేదంటూ ఆవేదన చెందుతున్న రైతులు యూరియా బస్తాల కొరకు గంటల తరబడి లైన్లో వేచి చూస్తున్న యూరియా అందడం లేదని ఆవేదన చెందుతున్నారు. ప్రతిరోజు గ్రామాల నుండి రైతులు పెద్ద ఎత్తున ఐజ ప్రాంతానికి పనులు మానుకొని వస్తు లైన్లో నిలుస్తూ ఆకలితో ఎంత ఓపిగ్గా ఎదురుచూసిన మందులు దొరకడం లేదంటూ ఆవేదన చెందుతున్నారు కేవలం ఒకటి లేదా రెండు లోడ్లు మాత్రమే యూరియా వస్తుంది రైతులకు అవసరమైనంత యూరియా బస్తాలను అందడం లేదని రైతులు వాపోతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులకు యూరియా బస్తాలు అందించాలని కోరుతున్నారు.

## ఉచిత రక్తదాన శిబిరం

**ఐజ మేజర్ న్యూస్ :** ఆగస్ట్ 15వ తేదీ అనగా నేటి ఉదయం 9గంటల నుండి జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ పరిధిలోని సాయి శివ హాస్పిటల్ (బ్రహ్మారెడ్డి ప్రజా వైద్యశాల) ఆవరణలో గద్వాల రోడ్డు నందు ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రజా పనికి యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ శిబిరం నందు ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు కాగలరని అని నిర్వాహకులు డి.ఎండి తాహేర్ జిల్లా వైస్ చైర్మన్ -రెడ్ క్రాస్ , డా.అబులైస్- మేనేజింగ్ డైరెక్టర్ సాయి శివ హాస్పిటల్ ఐజ వారు తెలిపారు.

## రాజోలి గ్రామ ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్షణమే ఇసుక అందించండి : సిపిఎం కేవీపీఎస్ సంఘం



**ఐజ మేజర్ న్యూస్ :** రాజోలి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం కెవిపిఎస్ సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ రామ్మోహన్ కు ఇసుకకు సంబంధించి వినతి పత్రం ఇచ్చిన కెవిపిఎస్ మండల కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ రాజోలి మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులకు ఇసుక చాలా ఇబ్బందిగాను చాలా కొరతగా ఉంది, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తుంగభద్ర నది నిండుగా ప్రవహిస్తున్నందువలన ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి చాలా కష్టంగా ఉందని ఇసుక దొరకడం లేదని రాజోలి మండల లోని తుమ్మిళ్ళ గ్రామం దగ్గర ఇసుక పుష్కలంగా ఉంది అక్కడి నుంచి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకి తక్కువ ధరకే అందుబాటులో ఉండే విధంగా ఇసుక వచ్చేలా చర్యలు తీసుకోవాలని మరియు ఒక టిప్పరు వేళ్ళకు వేళ్ళకు వసూలు చేస్తున్నారని లబ్ధిదారులకు ధరలు అందుబాటులు లేకుండా విపరీతంగా వేలకు వేలు వసూలు చేస్తున్నారని లబ్ధిదారులు అంటున్నారు కావున లబ్ధిదారుల కష్టాలను అర్థం చేసుకొని వాళ్లకు ఇసుక అందించేలా చర్యలు తీసుకోవాలి అని అన్నారు. అనంతరం తాహాసిల్దార్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇసుక అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు రేపల్లె సుందరాజు, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు నరసింహులు, సిఐటియు మండల కార్యదర్శి లక్ష్మన్న, ఆటో యూనియన్ అధ్యక్షులు జయన్న తదితరులు ఉన్నారు.

## చెరువుల తలపిస్తున్న మల్దకల్ తహాశీల్దార్ కార్యాలయం



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల తహాశీల్దార్ కార్యాలయం చెరువుల తలపిస్తోంది. వర్షం వస్తే కార్యాలయానికి పోవడానికి కూడా ఇబ్బందిగా మారింది. కాలు పెట్టడానికి కూడా స్థలం లేకపోవడంతో నీళ్లలోనే ప్రజలు నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. గేటు ముందు నుండి కార్యాలయం వరకు వర్షపు నీలు ఆగడంతో వచ్చిపోయే రైతులు,విద్యార్థులు, ప్రజలు కార్యాల లోపలకి వెళ్లడానికి బైకులు ఎక్కడపడితే అక్కడ అపినందున, ప్రజలకు ఇబ్బందిగా ఏర్పడిందని స్థానిక ప్రజలు అంటున్నారు. అధికారులు త్వరగా స్పందించి బైకులను ఒక సైడ్ కు ఆపాలని, ఈ కార్యాలయం ముందు మొరము వేసి నీరు ఆగకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## బిజ్వారంలో జోరందుకున్న వరి నాట్లు



**మల్దకల్ మేజర్ న్యూస్:** మండలంలోని రైతాంగం వ్యవసాయ పనులు బిజీగా ఉన్నారు. ఒకప్పుడు రెండు ఎద్దులతో రైతు వ్యవసాయం పనులు చేసేవారు. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు కాలంతో పోటీపడుతూ వ్యవసాయం పనులు వేగంగా చేస్తున్నారు. దాంట్లో భాగంగా వరి నాట్లు మొదలుకొని పత్తి, మిరప, మొక్కజొన్న, కందులు, శనగలు, ఇతర వ్యవసాయ పనులు కూడా యంత్రాల వాడకం పెరిగింది. మరోవైపు ర్యాలంపాడు రిజర్వాయర్ల నుంచి పంట పొలాలకు వారం నుంచి సాగు నీరును అధికారులు విడుదల చేశారు. కాలువల కింద ప్రస్తుతం వరి నాట్లు జోరు అందుకున్నాయి. దీంతో కూలీలకు డిమాండ్ పెరిగింది. ఒక్కో కూలి 600 నుంచి ?1000 వరకు చెల్లించి రైతులు వరి నాట్లు వేస్తున్నారు. ఇతర వ్యవసాయ పనులు చేసేందుకు రైతులకు కూలీల కొరత ఏర్పడింది. కర్నూలు, ఎమ్మిగనూరు, గూడూరు, సింగవరం, పులికల్లు, కర్ణాటక రాష్ట్ర జిల్లాలకు చెందిన కూలీల సహాయంతో రైతులు వరి నాట్లు పనులు చేయిస్తున్నారు.

## న్యూ ట్రినిటీ పాఠశాల మల్దకల్ లో శ్రీకృష్ణామి వేడుకలు




**మల్దకల్ మేజర్ న్యూస్:** మండలంలోని ట్రినిటీ హై స్కూల్, శ్రీ కృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా అక్షయ రెడ్డి గ్రూప్ అఫ్ స్కూల్స్ యాజమాన్యం, మాట్లాడుతు కృష్ణుడి గొప్పతనం తెలియజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలతో, పాటలతో అలరించారు. బాలకృష్ణుని, గోపికలు వేషధారణలతో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.దీనిలో, పాఠశాల ప్రధానోపాధ్యాయుల శ్రీ శభాష్టిన్, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత్రికేయులు ప్రజాపక్షంగానే పనిచేయాలి...
## పనిచేసే ప్రతి జర్నలిస్టుకు పక్కా ఇల్లు నిర్మాణం...
### ఖిల్లా గణపురం లో ప్రెస్ క్లబ్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి...






**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జర్నలిస్టులు ఎప్పటికీ ప్రజల పక్షంగానే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికై వారదులుగా పనిచేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులో పార్టీలకతీతంగా పనిచేయాలన్నారు నిజా నిజాలు నిర్ధారించుకొని రాసే వార్తలకు ఎప్పటికీ ప్రజాధరణం ఉంటుందని మొక్కుబడి వార్తలు వ్యక్తిగత విమర్శలతో కూడిన వార్తలు నిరాధార వార్తలు మనుషుల మధ్య వ్యత్యాసాన్ని పెంచుతాయే తప్ప దేనికి ఉపయోగ పడవు అని అలాంటి వార్తలను రాసేవాళ్లను సైతం ప్రోత్సహించరాదని ఎమ్మెల్యే సూచించారు జర్నలిస్టులకు ఉన్న సమస్యలు తెలుసునని వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రతి జర్నలిస్టుకు భేదాభిప్రాయాలు లేకుండా ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు తాను సొంతంగా జర్నలిస్టు కుటుంబాలకు భీమా చేయిస్తానని చెప్పానని అందుకు సంబంధించిన పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు స్థానిక నాయకులు, జర్నలిస్టులు సమన్వయంతో పనిచేయాలన్నారు ఖిల్లా గణపురం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ భవన అభివృద్ధికి తాను ఎల్లవేళలా సహకరిస్తానని రానున్న రోజుల్లో ఖిల్లా గన్నపురం ప్రెస్ క్లబ్ జిల్లాకే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, మండల అధ్యక్షులు విజయకుమార్, శ్యాంసుందర్, రవి నాయక్, ఆగారం ప్రకాష్, గంజాయి రమేష్, నవీన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముస్తాబైన వనపర్తి కలెక్టర్ కార్యాలయం...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు వనపర్తి కలెక్టర్ కార్యాలయం తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు సిద్ధమయ్యాయి విద్యుత్ దీపాలతో ప్రభుత్వ కార్యాలయాలను అధికారులు సిద్ధం చేశారు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి హాజరు కానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ తో పాటు అన్ని శాఖల అధికారులు ఐడిఓసి కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాటులను పర్యవేక్షించారు.

## భారీ వర్షాలకు ముందస్తు చర్యలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** భారీ వర్షాలకు ముందస్తు చర్యలు ఎస్ఐ నరేష్ కుమార్ చేపట్టారు తాడిపర్తి లక్ష్మీ సముద్రం చెరువు అలుగు పారడం వలన చెన్నూరుకు వెళ్లే దారిలో ముందస్తు చర్ల భాగంగా భారీ గేట్లు ఏర్పాటు చేయడం జరిగింది అదేవిధంగా చెల్లూరు గ్రామం నుంచి బుద్ధారం వెళ్లే రోడ్డులో చెన్నూరు వాగు పొంగిపోవడం వలన ముందస్తు చర్యలో భాగంగా పంచాయతీ సెక్రెటరీ సహాయంతో ఇలాంటి ప్రమాదం జరగకుండా కంచెలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** చిన్న చింతకుంట మండలంలోని లాలుకోట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కజిన్స్ ఫర్ నీడి దేవరకద్ర టీం, పాఠశాల ఉపాధ్యాయులు పద్మ , లక్ష్మి, సూర్య కళ, పద్మలత కుమారస్వామి ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫామ్ ఎస్ ఆంజనేయులు అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వనపర్తి ఉచిత టై, బెల్టు ఐడి కార్డ్ లు పంపిణీ కార్యక్రమము మండల విద్యాధికారి పి మురళీకృష్ణ చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు యూనిఫామ్ టై బెల్టు ఐడి కార్డులు పంపిణీ చేసినందుకు కజిన్స్ ఫర్ నీడి సంస్థ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా ఎన్నో విద్యార్థులకు అందించాలని ఆయన కోరారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి కుమారస్వామి, సి ఆర్ పి విజయసింహ, రాజశేఖర్ రావు, చైర్మన్ మాధవి పాఠశాల ఉపాధ్యాయురాల్లు సూర్య కళ, పద్మ ,లక్ష్మి , కజిన్స్ ఫర్ నీడి గ్రూప్ సభ్యులు, అంగన్వాడి టీచర్ మతీనా మరియు గ్రామంలోని పెద్దలు వెంకట రాములు వెంకటేష్ పాల్గొన్నారు.

## సరళ సాగర్ ప్రాజెక్టును సందర్శించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**మదనపురం మేజర్ న్యూస్:** మదనపురం మండల కేంద్రం శంకరంపేట గ్రామ పరిధిలోని సరళ సాగర్ ప్రాజెక్టు గేట్లు ఆటోమేటిక్ సైఫాన్ సిస్టం ఓపెన్ అవడంతో నేడు సరళ సాగర్ ప్రాజెక్ట్ ను సందర్శించి, రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందువల్ల అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి . అనంతరం పోలీస్ అధికారులతో మాట్లాడుతూ సైఫాన్ సిస్టం ఓపెన్ అవడం వల్ల పర్యాటకులు వస్తున్న సందర్భంగా సెల్ఫీలు దిగుతూ ప్రమాదాల భారిన పడే అవకాశం ఉండడం వల్ల బందోబస్తు నిర్వహించాలని కోరారు. తదనంతరం మీడియాతో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... సకాలంలో వర్షాలు కురిసి నియోజకవర్గంలో ప్రధాన జలాశయాలైన కోయిల్ సాగర్, సరళాసాగర్ నిండడం, నియోజకవర్గంలో ఎక్కడికక్కడ చెరువులు, కుంటలు అలుగు పరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు, కాంగ్రెస్ ప్రజా పాలనపై భగవంతుడి ఆశీర్వాదం ఉండడం వల్ల సకాలంలో వర్షాలు కురవడం, ప్రాజెక్టులు నిండడంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదనాపురం కొత్తకోట మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా బిజెపి కార్యదర్శిగా శంకర్ నాయక్ నియామకం



**గండీడ్ మేజర్ న్యూస్:** వికారాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యదర్శిగా గండీడ్ మండలానికి చెందిన శంకర్ నాయక్ ను నియమించారు. శంకర్ నాయక్ సాధారణ కార్యకర్తగా రాజకీయం ప్రారంభించి గండీడ్ మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా, పరిగి నియోజకవర్గ మెంబర్షిప్ ఇన్చార్జిగా, జాయింట్ కన్వీనర్ గా సేవలందించి అంచలంచలుగా ఎదుగుతూ జిల్లా కార్యదర్శిగా నియమించబడ్డాడు, ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో సాధారణ కార్యకర్తగా రాజకీయం ప్రారంభించి అందరి సహకారంతో పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించానని నాపై నమ్మకంతో వికారాబాద్ జిల్లా బిజెపి కార్యదర్శిగా నియమించిన వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డికి,సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, పార్టీ అభివృద్ధి కోసం అందరితో కలిసి పని చేస్తానని తెలిపారు.

## అకాల వర్షాలు..నీట మునిగిన పంటలులి లిపంటలు నీట మునగడంతో రైతన్నకు తీవ్ర నష్టం పంటలను పరిశీలించిన రెవిన్యూ పోలీస్ అధికారులు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్** అల్పపీడనంతో కురుస్తున్న అకాల వర్షాలకు పంటలు నీట మునిగి రైతన్నలు తీవ్రంగా నష్టపోయారు. మండలంలోని నెల్లికొండి, మద్దూరు తదితర గ్రామాలలో గొలుసుకట్టు కాలువలు నీటి ఉధృతి కారణంగా పది రోజుల క్రితం నాటి వేసుకున్న వరి పంట నీట మునిగిపోయింది.లోతట్టు ప్రాంతాల్లో వేసుకున్న పత్తి పంట నీట మునిగి తీవ్రంగా పత్తి, రైతులు నష్టపోయారు.నెల్లికొండి, సీతారాంపేట గ్రామాల మధ్య మన్నేవాగు కు వరద నీరు పోటెత్తడంతో సమీప పొలాలలో వేసిన వరి పంట నీట మునిగింది .ముందు జాగ్రత్తగా ఎవరు కూడా మన్నెవాగులోకి వెళ్లకుండా జాగ్రత్త పడాలని తహసిల్దార్ కె ఎల్లన్న ఇరు గ్రామాల ప్రజలకు సూచించారు.ఎప్పటికప్పుడు గ్రామస్థాయి అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో గల ప్రధాన రహదారి అనుకుని మన్నెవాగు ఉదృతంగా ప్రవహించడంతో స్థానిక ఎస్సై రామ్ లాల్ నాయక్, విద్యుత్ ఏఈ సురేందర్ లు పర్యవేక్షించారు.వడ్డేమాన్ సమీపంలోని హై స్కూల్ దగ్గర్లో గల వంతెన పైనుంచి వరద నీరు ప్రవహిస్తుండడంతో ఎవ్వరు కూడా దాటే ప్రయత్నం చేయరాదని ప్రమాద హెచ్చరికను జారీ చేశారు .మద్దూర్ గ్రామ సమీపంలో గొలుసుకట్టు కాలువ నుంచి వెళ్లే పిల్ల కాలువ వరదనీరుతో నిండుగా ప్రవహించడంతో సమీపంలోని 10 నుంచి 15 ఎకరాలలో వేసిన వరి పంట వరద నీరు ముంచేస్తుంది.ఐదు ఎకరాల్లో వేసిన పామాయిల్ పంట కూడా వరద నీటితో నిండిపోయింది.తహసిల్దార్ ఎల్లన్న తోపాటు ఆర్ ఐ లు తిరుపతయ్య, అమీర్ మునిగిపోయిన పంటలను పరిశీలించారు.అకాల వర్షాలతో నీట మునిగిన పంటలను పరిశీలించారు.ఎన్ని ఎకరాలలో పంట మునిగిందని అంచనా వేసి నివేదిక తయారుచేసి ఉన్నత అధికారులకు నివేదిస్తామని వారు తెలిపారు .అకాల వర్షాలతో గ్రామాలలో ఎక్కడికక్కడ చెత్త తోపాటు పిచ్చి మొక్కలు పెరగడంతో పరిసరాలు కంపు కొడుతున్నాయి.అకాల వర్షాల కారణంగా నీట మునిగిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రైతన్నలు కోరుతున్నారు. ఇప్పటివరకు మండలంలో 73.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని అధికారులు తెలిపారు.

## ఆలయంలో చోరీ నగల అపహరణ

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** దేవాలయం తాళం పగలగొట్టి బంగారు,వెండి ఆభరణాలు తస్కరించిన సంఘటన మండల పరిధిలోని మరికల్ గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం చౌడపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామంలో గల రామాలయం దేవాలయంలో పూజారిగా విధులు నిర్వహిస్తున్న పాండురంగ శర్మ ఈనెల 13వ,తేదీన రాత్రి యధావిధిగా దేవాలయంను మూసి వెళ్లారు,కాగా గురువారం ఉదయం దేవాలయం దగ్గరికి వెళ్లి చూడగా ఎవరో దుండగులు తాళం పగలగొట్టి గుడిలో ఉన్న 6మాసాల బంగారు పుస్తెలు,3వెండి కిరీటాలు దాదాపు 35వేల విలువైన ఆభరణాలను దొంగిలించినట్లు పూజారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## మహిళలకు ఆర్థిక అవగాహన



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** జాతీయ ఆర్థిక అవగాహనా దినోత్సవం సందర్భంగా ఆర్బీఐ సౌజన్యంతో, వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక సాక్షరత కేంద్రం ద్వారా ఊట్కూర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో మహిళా సంఘ సభ్యులకు ఆర్థిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పొదుపు, ఆర్థిక లావాదేవీలు, అలాగే ప్రధాన్ మంత్రి జనధన్ యోజన, ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన్ మంత్రి సురక్షా బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన మరియు సుకన్య సమృద్ధి బ్యాంకు ఖాతా వంటి కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై కౌన్సిలర్ ఎస్కే. చాంద్ సుల్తానా వివరణ ఇచ్చారు. ఎంపీడీవో ధనుంజయ గౌడ్ మాట్లాడుతూ, ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా స్వావలంబులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘ సభ్యులు, ఎస్బిఐ బ్రాంచ్ సిబ్బంది, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు సందర్భంగా అన్నదాతలకు జాతీయ జెండాలను అందించిన బిజెపి నాయకులు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలో గురువారం రోజు పంద్రాగస్టు పురస్కరించుకొని రైతులకు జాతీయ జెండాలను పంచారు. ఈ సందర్భంగా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం (15 ఆగస్టు) సందర్భంగా, భారతదేశ గౌరవానికి ప్రతీక అయిన త్రివర్ణ పతాకం ప్రతి ఇంటి వద్ద ఎగరడం లక్ష్యంగా, జోగులాంబ గద్వాల జిల్లా బింగిదొడ్డి పొలాలలో రైతులకు జాతీయ జెండాల పంపిణీ చేపట్టాం అన్నారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం దేశభక్తి, ఐక్యత భావనను ప్రజల్లో మరింత పెంపొందించడం హర్ ఘర్ తిరంగా" పిలుపును విస్తరించడం, యువత, మహిళలు ,రైతులు, కార్మికులు లకు జాతీయ పతాకం ప్రాముఖ్యతను తెలియజేయడం అని అన్నారు. జాతీయ పతాకం మన గర్వం ఇది మన స్వేచ్ఛ, త్యాగం, ఐక్యతకు ప్రతీక, ప్రతి ఇంటి వద్ద ఈ జెండా ఎగరడం ద్వారా దేశభక్తి తరతరాలకు చేరుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం బీజేపీ అయిజ మండలం అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి, అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, మండల అధ్యక్షులు గోపాలకృష్ణ కలిసి, జాతీయ జెండాల వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వీరితో పాటుగా కార్యక్రమంలో నరసింహులు, తిమ్మరెడ్డి, వెంకటేష్, నాగరాజు నాయకులు, కార్యకర్తలు స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ని బుద్ధారం గ్రామంలో టీఆర్ఎస్ మడ్డి లచ్చ గౌడ్ మరణించడంతో ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరామర్శించి ఓదాచి పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య మాజీ ఎంపీటీసీ శేఖర్ గౌడ్ ఏశమోని శేఖర్ రాచాల శీను చిక్కొండ లక్ష్మయ్య ఎండి గౌస్ శంకర్ లచ్చగాడు వెంకటేష్ తదితరులున్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గురువారం సాయంత్రం ఏర్పాట్లను పరిశీలించారు. ఉదయం 9.30 గంటలకు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేయనున్నారని అనంతరం ముఖ్య అతిథి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వనపర్తి జిల్లా ఐ.డి.ఒ.సి ప్రాంగణంలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ వర్షం వచ్చినా వేడుకలకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ ఎ. ఓ భాను ప్రకాశ్ ను ఆదేశించారు. విద్యార్థులు, అధికారులు, ప్రజలు వేడుకలను వీక్షించడానికి అనువైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్టాల్స్ ఏర్పాట్లను సైతం పరిశీలించారు.

## పొంగి పొర్లుతున్న వాగులు



**మూసాపేట మేజర్ న్యూస్:** గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో వాగులు వంపులు దొర్లుతున్నాయి. ఎక్కడ చూసినా వర్షపు నీటితో వ్యవసాయ పొలాలు దర్శనమిస్తున్నాయి .భారీ వర్షాల కారణంగా వాగులు, బావుల దగ్గరికి వెళ్ళరాదని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి మండల ప్రజలను కోరారు. గురువారము మండలంలోని పోల్కంపల్లి దగ్గర పెద్దవాగు, కప్పట వాగు నీటి ప్రవాహం పెరగడం వలన పోల్కంపల్లి గ్రామానికి చెందిన గొర్రెలు, గొర్రె కాపర్లు నీటి మధ్యలో చిక్కుకుపోవడంతో కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, జిల్లా ఫైర్ అధికారి కిషోర్, మూసాపేట తాసిల్దార్ రాజు ,భూత్పూర్ సిఐ, మూసాపేట ఎస్సై వేణు, పెద్ద వాగు దగ్గరికి చేరుకొని నీటి ప్రవాహంలో చిక్కుకున్న గొర్రెలను, కాపర్లను బోట్ల సహాయంతో సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. మండలంలో పెద్దవాగు పెద్ద ఎత్తున ప్రవహిస్తున్నందున సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ కలెక్టర్ కోరారు.

# ఏఎస్ఐ మహమ్మద్ మొయిజుద్దీన్‌కు ఐపిఎం మెడల్

### - అభినందించిన ఎస్పీ జానకి



**పాలమూరు మేజర్ :** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖలో ఏ ఎస్ ఐ( 565) గా విధులు నిర్వర్తిస్తున్న మొహమ్మద్ మొయిజుద్దీన్ కి ఇండియన్ పోలీస్ మెడల్ ని భారత ప్రభుత్వం ప్రకటించింది. 1989 సంవత్సరంలో పోలీస్ కానిస్టేబుల్‌గా నియమితులై, అలంపూర్, తిమ్మాజిపేట్, జడ్చర్ల, పెద్దకొతపల్లి, కోస్గి పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. 2012లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొంది డిసిఆర్బిలో, 2018లో ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొందారు. మహబూబ్‌నగర్ సి సి ఎస్, హన్వాడ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ప్రస్తుతం కోయిలకొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన అందించిన విశిష్ట సేవలకు ఇప్పటివరకు 70 కాష్ రివార్డులు, 18 జి.ఎస్.ఇ లు, 12 ప్రశంస పత్రాలు, సేవా పతకం (2013), టీఎస్ ముఖ్యమంత్రి సర్వోన్నత పోలీస్ పతకం (2017), ఉత్తక పోలీస్ పతకం (2019) అందుకున్నారు. ఇండియన్ పోలీస్ మెడల్ రావడం పట్ల ఎస్పీ డి. జానకి , మొహమ్మద్ మొయిజుద్దీన్ ని ప్రత్యేకంగా అభినందించారు. పోలీసు శాఖలో ఆయన చూపిన క్రమశిక్షణ, అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత ప్రశంసనీయమని, పురస్కారం ఆయన కృషికి లభించిన అతి గౌరవం" అని పేర్కొన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రమాదంగా ఉండాలి

### - 7వ జోన్ డి ఐ జి ఎల్ ఎస్ చౌహాన్



**పాలమూరు మేజర్ న్యూస్:** భారీ వర్షాల పట్ల ప్రజల ప్రమాదంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, నీటి ప్రవాహాలు, కాలువలు నదులు చెరువుల వద్దకు వెళ్ళరాదని జోగులాంబ గద్వాల 7వ జూన్ డిఐజి ఎల్ ఎస్ చౌహాన్, ఎస్పీడీ జానకి ప్రజలకు సూచించారు. భారీ వర్షాలతో భూత్పూర్ మండలం షేర్ పల్లి గ్రామ పరిధి లోని కోమటికుంట అలుగు పారి పక్కనే ఉన్న జాతీయ రహదారిపై కి ట్రాఫిక్‌అంతరాయం కలగడంతో సమాచారం అందుకున్న వారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేసుకున్నారు. పోలీసు సిబ్బంది తో కలిసి పరిస్థితిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకున్నారు. 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలిటెక్నిక్ కళాశాల వెళ్ళే రైల్వే అండర్ బ్రిడ్జ్‌లో నీటిమట్టం పెరగడంతో ప్రజల రాకపోకలు నిలిచిపోవడం తో ఎస్పి డి. జానకి సంఘటన స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిలిచిన నీటిని మోటార్ల సహాయంతో వెంటనే బయటకు పంపించి, వాహనదారులు మరియు పాదచారులు సురక్షితంగా రాకపోకలు సాగించేలా చూడాలని సూచించారు. సందర్భన లో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, వన్ టౌన్ ఎస్సై సీనయ్య మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఊరంచుతండాలో నూతన పాఠశాల ప్రారంభం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఊరంచుతండా గ్రామంలో ప్రాథమిక పాఠశాల లేక విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని గ్రామానికి చెందిన నాయకులు ఎల్హెచ్పిహెచ్ జిల్లా గౌరవ అధ్యక్షులు శంకర్ నాయక్,ఏఎంసీ డైరెక్టర్ శంకర్ నాయక్,మాజీ ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ నాయక్ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా,అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఊరించుతండాలో నూతనంగా మండల ప్రాథమిక పాఠశాలను మంజూరు చేశారు. గురువారం నుండి 24మంది విద్యార్థులతో నూతన ప్రాథమిక పాఠశాల పండగ వాతావరణంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రామ నాయకులు ఎల్హెచ్పిహెచ్ జిల్లా గౌరవ అధ్యక్షులు శంకర్ నాయక్ మాట్లాడుతూ మా గ్రామానికి నూతన పాఠశాల ఏర్పాటు కావడం చాలా సంతోషదాయకమని,ఎన్నో సంవత్సరాల కల నెరవేరిందని,మా గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి,మండల ఏఎంసి చైర్మన్ హరలింగం,తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో జయరాం నాయక్,ఎంఈఓ నాగ్యా నాయక్,భూపాల్ రెడ్డి,వాసు యాదవ్,హమీద్ మహేక్,రాఘవిర్ శర్మ,ఏఎంసీ డైరెక్టర్లు పురుషోత్తం రెడ్డి,వెంకటేష్ యాదవ్,నరేష్,కూచూర్ సురేష్,యూత్ అధ్యక్షులు నీలకంఠం,అమ్మాపూర్ నరసింహులు,ముంత నరసింహులు,యాదయ్య,రవీందర్ రెడ్డి,సత్యం గౌడ్,బాలస్వామి,కొల్లి నర్సిములు,సిర్ప సత్యం,తిరుమలయ్య సురేష్ గౌడ్,పాఠశాల ఉపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### మండలంలో కురిసిన భారీ వర్షం, పొంగిపొర్లుతున్న చెరువులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, తహసీల్దార్ లక్ష్మి దేవి





**రేవల్లి మేజర్ న్యూస్ :** మండలం మొత్తం గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. పలు గ్రామాలలో చెరువులు, వాగులు నిండి అలుగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కేశంపేట, నాగపూర్ గ్రామాల్లో భారీగా వర్షం కురవడంతో వరద నీరు రోడ్లపైకి చేరి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. సాయంత్రం సమయానికి పనులు ముగించుకొని ఇళ్లకు వచ్చే కూలీలు, రైతులు ఒకరినొకరు పట్టుకొని భారీ గా వస్తున్న చెరువు అలుగు దాటుతూ తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నాగపూర్ చెరువు పారుతున్న అలుగు ప్రదేశానికి గ్రామస్తులు, యువకులు వెళ్లి ఫోటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. మరికొందరు వరద నీటికి చేపలు వస్తుండడంతో వాటిని పట్టుకోవడం కోసం ఎగబడుతున్నారు. అయితే కురుస్తున్న భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షం కురిస్తునప్పుడు అత్యవసర పరిస్థితి ఉంటే బయటికి రావాలని, కాలువల వెంట, వాగుల సమీపలలో ఉండే వారు జాగ్రత్త గా ఉండాలని, అలాగే గ్రామాలలో ఉండే ప్రజలకు తెలియజేయాలని తహసీల్దార్ లక్ష్మి దేవి ఆయా గ్రామాల అధికారులకు చెప్పారు.

# ప్రజా పోరాటాల్లో సిపిఐ కి వందేళ్ళ చరిత్ర: శ్రీరామ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రజా పోరాటాల్లో సిపిఐ కి వందేళ్ళ చరిత్ర ఉందని మరే రాజకీయ పార్టీకి ఇంత ఘన చరిత్ర లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే శ్రీరామ్ అన్నారు. గురువారం వనపర్తి సిపిఐ జిల్లా కార్యాలయం వద్ద సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను విడుదల చేసి మాట్లాడారు. ఉత్తరప్రదేశ్ కాన్పూర్ లో 1925, డిసెంబర్ 26న సిపిఐ ఆవిర్భవించి స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపు ఇచ్చిన తొలి పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. రాష్ట్రంలో సిపిఐ నిర్వహించిన తెలంగాణ సాహిద రైతాంగ పోరాటం ప్రపంచ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖిత తగ్గిందన్నారు. నిజాం పీడల నుంచి ప్రజలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిందన్నారు. కార్మికులు కర్షకులు బడుగు బలహీన ప్రజల గొంతుకగా చట్టసభల్లో బయట పోరాటాలు నడిపిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి కోసం సిపిఐ సాగించిన పోరాటం చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. అంతటి చరిత్ర గల సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభలు మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారంలో ఈనెల 19 నుంచి 22 వరకు జరుగుతుందని జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సీనియర్ నేత కళావతమ్మ, సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్,సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ,చిన్న కురుమన్న, జయమ్మ, శిరీష,రాంబాబు,మహేష్,వంశి,విష్ణు,జ్యోతి,మైబుసు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయాలి.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఐకెపి వివోఏ లకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఐకెపి వివోఏ (ఉద్యోగుల సంఘం సీఐటీయు అనుబంధం) లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో 20వేల రూపాయల వేతనం ఇస్తానని హామీ ఇచ్చిందని, ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ స్థాయిలో మహిళా స్వయం సహాయక బృందాలను బలోపేతం చేసి మహిళా సాధికారత లో ముఖ్య పాత్ర పోషిస్తున్న వీవోఏ లకు ప్రభుత్వం వెంటనే 20వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ వివోఏ ల సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాం అంజి,దరూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గద్వాల మండల వీవోఏలు పాల్గొన్నారు.

## దేవాలయాలోనే మానసిక ప్రశాంతత. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** దేవాలయాలోనే మానసిక ప్రశాంతత దొరుకుతుందని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని శ్రీమాతా పోచమ్మ విగ్రహ ప్రతిష్ట, బోనాల పండుగ కార్యక్రమానికి స్థానిక నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు శ్రీశైలం, సత్యం, మాజీ వైస్ చైర్మన్ గోవర్ధన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడు, కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, మాజీ వైసీపీ వెంకటయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్, శ్రీధర్, భగత్ సింగ్ ప్రదీప్ ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ గెల్వ లాంబ మాత జాతర ఉత్సవాలు



**వంగూరు మేజర్ న్యూస్.** మండల కేంద్రంలోని శ్రీ గెల్వాలాంబ మాత జాతర ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. జాతర సందర్భంగా రెండవ రోజు గురువారం పద్మశాలి మున్నూరు కాపు రెడ్డి గౌడ బోయ యాదవ వివిధ కులాలకు చెందిన మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు గండ దీపాలను సమర్పించడంతోపాటు ఎడ్ల బండ్లు వాహ నాలను అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర సందర్భంగా ఈ ప్రాంతానికి చెందిన భక్తులే కాకుండా నల్గొండ హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల నుండి వేల సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. జాతరను పురస్కరించుకొని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విచ్చేసి మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీఐ విష్ణువర్ధన్ రెడ్డి ఎస్ ఐ మహేష్ గౌడ్ పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నకిన మోని శేఖర్ కమిటీ సభ్యులు నిర్వాహకులతో పాటు బిఆర్ఎస్ నాయకులు నారాయణరావు గణేష్ రావు రాజేందర్ రెడ్డి నరసింహారెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి శ్రీపతిరావు పుల్లయ్య యాదవ్ ఎలా గౌడ్ శ్రీనివాసులు మురళి గౌడ్ దామోదర్ పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**మరికల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత ఎస్ సూర్య మోహన్ రెడ్డి కోరారు. రాష్ట్రంతోపాటు నారాయణపేట జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావొద్దని, విద్యుత్ స్తంభాలను కరెంట్ తీగలను ట్రాన్స్ ఫార్మర్లను తాకవద్దని రోడ్డుపై వెళ్లేటప్పుడు మ్యాన్ హోల్స్, డ్రైనేజీని గమనించి వెళ్లాలని సూచించారు. ఉధృతంగా ప్రవహించే చెరువులు వాగుల వద్దకు వెళ్ళవద్దని, కూలిపోయే స్థితిలో ఉన్న పాత గోడలను తాఖుండా, పాత ఇళ్లల్లో ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వర్షం కురుస్తున్నప్పుడు చెట్ల కింద నిలబడటం, కూర్చోవడం చేయవద్దని, వర్షంలో పిల్లలను ఆడుకునేందుకు పంపించొద్దని వివిధ గ్రామాల ప్రజలకు కోరారు.

## రోడ్లను వెంటనే మరమ్మతులు చేయించాలి



**దరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణ సూచన మేరకు స్థానిక సమస్యల పై మండల తహశీల్దార్ నరేందర్ కి వినతి పత్రం అందజేసిన బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,మండల నాయకులు ఈ సందర్భంగా డికె. స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ దరూర్ మండల కేంద్రంలో మరియు గ్రామాలలో ఎటు చూసినా రోడ్లన్నీ గుంతలమయంతో బురదతో పేరుకుపోయి ఉన్నాయి వీటిని వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలి అని కోరారు. ఎన్నోరోజుల నుంచి రోడ్లు అధ్వానంగా ఉన్నాయని బురద పెరుక పోయి మరమ్మతులకు నోచుకోక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని రోడ్లను వెంటనే మరమ్మత్తు చేయించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ తో కూడిన యూరియా కావలిసినంత అందుబాటులో సరఫరా చేసిన. ఇక్కడ యూరియా అందుబాటులో లేకుండా పోయింది. ఈ విషయం లో తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బొటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు, అక్కల రమాదేవి,జిల్లా ఉపాధ్యక్షుడు దరూర్ కిష్టాన్న, గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి,మండల తిమ్మా రెడ్డి,మార్లబీడు జనార్దన్ రెడ్డి,బలిగేరా నల్లా రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు రాజేష్ అయ్యా,బిజెపి సీనియర్ నాయకులు క్రిష్ణారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి శ్రీను, బాబుల్ రెడ్డి, వేమారెడ్డి, దోర్నాల శేఖర్ అయ్యా , నరసింహ ఆచారి, తిప్పన్న, సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉమ్మడి జిల్లాల ఉన్నత పాఠశాలలకు చెస్ బోర్డులు వితరణ చేసిన ఎన్ఆర్ఐ రవి ప్రకాష్



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని బాలుర ఉన్నతపాఠశాలలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని అన్ని పాఠశాలలకు చెస్ బోర్డులు ఎన్ఆర్ఐ రవి ప్రకాష్ వితరణ చేయడం జరిగింది. ఆ సందర్భంగా కొత్తకోట మండలంలోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెస్ బోర్డ్స్ ను ఇవ్వడం కోసం ఒక గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి కృష్ణయ్య నేతృత్వంలో మండల రిసోర్స్ కేంద్రం వేదికగా ఏర్పాటు చేయడం జరిగింది. మండల విద్యాధికారి ప్రారంభిస్తూ ఎన్నారై ఫౌండేషన్ ఫౌండర్ రవి ప్రకాష్ పేద విద్యార్థుల కోసం తమ దాతృత్వాన్ని ప్రదర్శించారని చదరంగంలో తగిన నైపుణ్యాలను ఏర్పరచుకొని రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిరాసిపల్లి స్కూల్ కాంప్లెక్స్ గెజిటెడ్ హెడ్మాస్టర్ శ్రీనివాస రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ చదరంగం అనేది గొప్ప కలని ఈ కలలో తగిన విధంగా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ అంతర్లీనంగా ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి భావి జీవితంలో చదరంగాన్ని ఒక గొప్ప క్రీడగా భావించి రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించి దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు జాతీయ జెండా జాతీయ నాయకుల ఫోటోల పంపిణీ....



**మక్తల్ మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలో కొత్తగా ఏర్పాటు చేసిన బీసీ కాలనీ,జగజ్జీవన్ రామ్ కాలనీ పాఠశాలలకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా, జాతీయ నాయకులు మహాత్మ జ్యోతిరావు బాపులే,అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ చిత్ర పటాలను సురక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. గతం లో కూడా వేరే పాఠశాలలకు మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలు, పలకలు కూడా అందించడం జరిగిందని సురక్ష ఫౌండేషన్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కొత్తగా ఏర్పాటు అయిన పాఠశాలలకు జాతీయ నాయకుల చిత్రపటాలను ,జెండా లను అందించడం చాలా ఆనందంగా ఉందని సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురక్ష ఫౌండేషన్ సభ్యులు రాజు, నరేందర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గీత, నందిత, సిఆర్పి సునీత పాల్గొన్నారు.

## గొర్రె కాపర్లను కాపాడిన అధికారులు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణముగా పెద్దమ్మ వాగు, కప్పెట వాగు నీటి ప్రవాహం పెరగడం వలన గురువారం ఉదయం పోల్కంపల్లి గ్రామము సంబంధించిన గొర్ల కాపర్లు పది మంది మరియు 800 గొర్రెలు నీటి మద్యలో చిక్కుకోవడం జరిగింది. గొర్రెల తో పాటు గొర్లకాపాలను కాపాడినట్లు అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ ) ఏనుగు నరసింహ రెడ్డి తెలిపారు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఉదయం 8 గంటల నుంచి పోల్కంపల్లి గ్రామానికి వెళ్ళి సంఘటన జరిగిన ప్రదేశం వెళ్ళి జిల్లా ఫైర్ అధికారి కిషోర్, మూసాపేట తహసీల్దార్ రాజు మరియు సిఐ,ఎస్ఐ పోలీస్ తో కలిసి గ్రామ యువకుల సహకారముతో 10 మంది గొర్రెల కాపారులను 800 గొర్రెలను ఎలాంటి ప్రమాదం లేకుండా సూరక్షితముగా కాపాడటం జరిగిందన్నారు మహబూబ్ నగర్ నుంచి రెండు బోట్ లను తెప్పించడం జరిగిందన్నారు. తెలంగాణ ఫైర్ డిపార్ట్మెంట్ నుంచి 10 మంది సిబ్బంది ఇందులో పాల్గొన్నారు.

## అయిజ లో 108 అంబులెన్స్ ను అకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప



**ఐజ మేజర్ న్యూస్ :** 108 అంబులెన్స్ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మరియు జిల్లా ప్రజలకు సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప అన్నారు. గురువారం రోజు ఐజ ఆసుపత్రి లో ఉన్న 108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన ఆయన మెడికల్ ఎక్విప్మెంట్ అన్ని ఎలా పనిచేస్తున్నాయి అని సిబ్బంది ను అడిగి తెలుసుకున్న తరువాత ఒక్కొక్క మెడికల్ ఎక్విప్మెంట్ ని చెక్ చేశారు. మల్టీ ఛానల్ మానిటర్ మరియు బిపి ఆపరేటర్ మరియు లారింజస్కోప్, ధర్మామీటర్, సికాలర్, ఏఈడి మిషన్ మరికొన్ని పరికరాలను వాటి పనితీరు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప గారు మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా 108 అంబులెన్సు సిబ్బంది అప్రమత్తంగా ఉండి జిల్లా ప్రజలకు సేవలు అందించాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధురి మరియు 108 డిస్టిక్ కోఆర్డినేటర్ డి. రత్నమయ్య,డిస్టిక్ డాటా మేనేజర్ రామాంజనేయులు, సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నర్సింలు మరియు పైలట్ ఈదన్న పాల్గొన్నారు.

## చేతికొచ్చిన పంట వర్షార్పణం





**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి చేతికి వచ్చిన పంట వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు పడటంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కురువ చిన్న కిష్టన్న మూడున్నర ఎకరాలలో వేరుశనగ పంట సాగు చేశాడు. పంట చేతికి వచ్చే సమయానికి వర్షాలు పడటంతో కూలీలు దొరకక వేరుసెనగ పంట వేరుశనగలు పంట పైనే మొలకలత్తాయి. సుమారు రైతుకు రెండు లక్షల రూపాయలు నష్టం వచ్చిందని రైతు ఆవేదన చెందాడు. కూలీలు దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులు చేతికొచ్చిన పంట మొలకలు ఎత్తడంతో రైతుల తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ప్రస్తుతం వరి నాట్లు జోరు అందుకున్నాయి. దీంతో కూలీలకు డిమాండ్ పెరిగింది. ఒక్కో కూలి 600 నుంచి 1000 వరకు చెల్లించి రైతులు వరి నాట్లు వేస్తున్నారు. ఇతర వ్యవసాయ పంటల పనులు చేసేందుకు రైతులకు కూలీల కొరత ఏర్పడింది. రైతును ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వేడుకున్నాడు.

## నేటి నుండి ఊట్కూరులో ఆర్య సమాజ్ శ్రావణవేద త్రిదినసీయ యజ్ఞం



**ఊట్కూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఆర్య సమాజ్ మందిరంలో ఆగస్టు 15 నుంచి 17 వరకు శ్రావణవేద త్రిదినసీయ యజ్ఞం ఘనంగా జరగనుంది. నిర్వాహకులు కనకప్ప ఆర్య తెలిపారు వేదపఠనం, దేవ యజ్ఞం, భజనలు, ప్రవచనాలతో ఈ మూడు రోజుల కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో జరుగుతుందని. ప్రతిరోజు కార్యక్రమం:ఉదయం 9:00 నుంచి 11:00 వరకు దేవ యజ్ఞం సాయంత్రం 4:00 నుంచి 6:00 వరకు భజనలు, ప్రవచనాలు ముఖ్య కార్యక్రమం: ఆగస్టు 17 ఆదివారం ఉదయం 9:00 గంటలకు పూర్ణాహుతి నిర్వహించబడుతుంది. ముఖ్య అతిథులు:శ్రీమాన్ విరల్ రామ్ ఆర్య ముఖ్య మంత్రి, సాంస్కృతిక ఆర్యప్రతినిధి సభ న్యూ ఢిల్లీ, శ్రీ ఆచార్య హరికిషన్ వేధాలంకార్ ఉపాధ్యక్షులు, ఆర్యప్రతినిధి సభ, తెలంగాణ ఆంధ్రప్రదేశ్, శ్రీమతి అనిలమ్మ ఆర్య అధ్యక్షులు, పల్లె ఆర్య సమాజం శ్రీ మిశ్రి నర్సన్న ఆర్య వై.ఎం.యం, రాష్ట్ర జిల్లా స్థాయి ఆర్య సమాజ్ ప్రతినిధులు ఈ యజ్ఞానికి హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
15 ఆగష్టు 2025

# అత్యవసరం ఉంటేనే బయటికి వెళ్ళండి : గాధిర్యాల్ మాజీ ఉపసర్పంచ్ బి.రామకృష్ణ




**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎడతెరిపి కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బిఆర్ఎస్,మాజీ ఉపసర్పంచి, బి.రామకృష్ణ. గురువారం పత్రిక ప్రకటన రూపంలో తెలిపారు.ఎడతెరిపి గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అత్యంత అవసరం ఉంటేనే బయటికి వెళ్లాలని సూచించారు. ప్రమాదం జరిగితే ఉన్నత అధికారులకు లేదా పోలీస్ సిబ్బందికి తెలియజే యాలన్నారు.































